## పారిశుద్ధ్య పనుల నిర్వహణను నిత్యం పర్యవేక్షించండి..

### -జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ఎన్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

నగర పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య పనుల నిర్వహణను నిత్యం పర్యవేక్షించాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్, జిల్లా విశాఖ కలెక్టర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో భాగంగా జోన్ 2 పరిధిలో జోడుగుళ్ళ పాలెం నుండి నుండి గీతం కాలేజీ ,ఋషికొండ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోడుగుళ్ళ పాలెం నుండి ఋషికొండ వెళ్లే మార్గంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, రోడ్లపై వ్యర్థాలు లేకుండా చూడాలని, రోడ్డుపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని, కేబుల్ వైర్ల కొరకు తీసిన గోతులను పూడ్చేందుకు కొంతకాలం పట్టినట్లయితే ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సెంటర్ మీడియన్‌లలో ఒరిగిన గ్రిల్స్ నకు మరమ్మత్తులు చేపట్టి వాటిని సరిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగిసినందున కూడళ్ళలో పలునాయకుల విగ్రహాలకు ఉన్న ముసుగులను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ హైలాండ్లలో, ప్రధాన జంక్షన్‌లలో ఉన్న మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, సెంటర్ మీడియన్‌లలో ఎండిపోయిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అలాగే మొక్కలను ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయాలని డిడిహెచ్ దామోదర రావుకు ఆదేశించారు. నగర పరిశుభ్రత, సుందరీకరణ దృష్ట్యా పారిశుద్ధ్య పనుల నిర్వహణలో నిరంతరం పర్యవేక్షించాలని, ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, తరలింపు, తడి వ్యర్థాలనుండి ఎరువు తయారీ వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక దృష్టిని సారించాలని తద్వారా బహిరంగ ప్రదేశాలు, రోడ్లు నిత్యం పరిశుభ్రత కలిగి ఉంటాయని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి కు కమిషనర్ ఆదేశించారు. ప్రధాన ఇంజనీర్ శివప్రసాద్ రాజు, 2,3,4 జోనల్ కమిషనర్లు, ప్రధాన వైద్యాధికారి డా.ఈఎన్ వి.నరేష్ కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదర రావు, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ఏసిపి తిరుపతిరావు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించండి.. జోన్ -5 కమిషనర్ బొడ్డేపల్లి రాము



మాధవధార, మార్చి 5, ప్రభాతవార్త

సకాలంలో పన్నులు చెల్లించి జీవీఎంసీ అభివృద్ధికి దోహదపడాలని జోన్ -5 కమిషనరు బొడ్డేపల్లి. రాము పేర్కొన్నారు. బుధవారం 50 వార్డు మురళి నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా గెడ్డలలో పూడికలను తీసివేసే పనులను పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో మాట్లాడుతూ రోజువారి సేకరించే చెత్తలో ఎటువంటి ఆటంకం ప్రజలు కలగోడదని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షుడు సనపల వరప్రసాద్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

### సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

ఈ నెల 5, 6వ తేదీల్లో జిల్లాలో జరగబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 5వ తేదీ రాత్రికి ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నగరానికి చేరుకుంటారని, మరుసటి రోజు 6న గీతం యూనివర్శిటీలో జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు సెక్యూరిటీ పరమైన అంశాల్లో పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## దేశాభివృద్ధిలో సైంటిస్టుల పాత్ర అమోఘం



గోపాలపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

భారతదేశం ప్రగతి పథంలో పయనించడానికి శాస్త్రవేత్తలు చేపట్టిన అనేక పరిశోధనలు కీలకంగా వ్యవహరించాయని డిఆర్‌డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ అవినాష్ చందర్ అన్నారు. స్థానిక ఎన్ఏడి దరి నావిక సమరశాస్త్ర సాంకేతిక ప్రయోగశాల (ఎన్ఎస్‌టిఎల్)లోని మహాపాత్రో మానసి ఆడిటోరియంలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ వందల ఏళ్ల క్రితం తమ పరిశోధనలతో అబ్బురపరిచిన శాస్త్రవేత్తలు చరక, శశ్రుత, వరాహ మిహిర, ఆర్యభట్ట తదితరులు నేటి శాస్త్రవేత్తలకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అకాడమిక్ ఇన్స్టిట్యూషన్ లకు భారతీయ శాస్త్రవేత్తలు వెన్నుముకగా నిలవడం గర్వకారణం అన్నారు. ఎన్ఎస్టిఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ ప్రసంగిస్తూ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఎన్ఎస్‌టిఎల్‌లో నిర్వహించడం పరిపాటి అన్నారు. వికసిత భారత్‌లో భాగంగా యువ భారతీయ శాస్త్రవేత్తలు ప్రపంచ నాయకత్వ లక్షణాలను పునికి పుచ్చుకోవడం హర్షనీయమన్నారు. ముందుగా డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వేడుకల సందర్భంగా అత్యుత్తమ పరిశోధనలు చేపట్టిన సైంటిస్ట్ కె ఉదయానందుకు సిలికాన్ మెడల్ అందజేశారు. క్విజ్ పోటీలలో మొదటి రెండు స్థానాలను సాధించిన నరవ జిల్లా పరిషత్ హై స్కూల్, ఎన్ఎస్‌టిఎల్ రాంనాథ్ సెకండ్ హై స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ హెచ్ ఎం దాస్, రాజేశ్వరి దేవి, జీవీ కృష్ణకుమార్, ఎస్.కె పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

## బ్లూఫ్లాగ్ పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టాలి

### రుషికొండ బీచ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేలా సమష్టి కృషి చేయాలి

### -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ జరిగేలా రుషికొండ బీచ్‌లో యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సమష్టి కృషి చేసి బీచ్ కు పూర్వ వైభవం తీసుకురావాలని, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా, సంఖ్య పెరిగేలా తగిన ప్రణాళికలతో పనులు చేయాలని సూచించారు. పర్యాటకులకు అనుకూలించే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. రుషికొండ బీచ్ కు ఇటీవల బ్లూఫ్లాగ్ రద్దైన క్రమంలో బుధవారం ఆయన రుషికొండ బీచ్ ను సందర్శించారు. పరిశసరాల్లో కలియతిరిగిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. పర్యాటకుల వాహనాల పార్కింగ్, కూర్చొని సేదతీరేందుకు ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలించారు. పరిశుభ్రతా చర్యలను చూశారు. దుకాణాల సముదాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రీనరీ తదితర అంశాలను పరిశీలించిన ఆయన అధికారులకు వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతులను సమకూర్చాలని, ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చూడాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని పోలీస్ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగైన చర్యలు చేపట్టాలని, దుకాణాల సముదాయాల నిర్వహణ, ఆహార పదార్థాల తయారీ, ధరల నియంత్రణ తదితర అంశాలపై పూర్తి పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. పర్యాటక శాఖ అధికారులు మిగిలిన శాఖల అధికారులతో సమన్వయం వహించి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యటనలో ఆయన వెంట టూరిజం శాఖ ఇన్చార్జి ఆర్డీ జగదీశ్, టూరిజం అధికారి దాస్, వీఎంఆర్డీఏ, టూరిజం, పోలీస్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.



## జూనియర్ వైద్యులకు దిశా విద్యార్థుల మద్దతు



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

వెటర్నరీ జూనియర్ డాక్టర్ల పోరాటానికి దిశ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా దిశ సభ్యులు మాట్లాడుతూ గత నెల రోజులుగా స్టైపెండ్ పెంపు కోసం గత నెల రోజులుగా పోరాడుతున్న వెటర్నరీ జూనియర్ డాక్టర్లకు బుధవారం మార్చి 5న దిశ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రా యూనిర్సిటీ విద్యార్థులు మద్దతు తెలిపారు. వెటర్నరీ జూనియర్ డాక్టర్లకు నెలకి కేవలం రూ.7వేలు మాత్రమే స్టైపెండ్ వస్తుంది. పెరుగుతున్న అద్దెలు, సరుకుల ధరలను బట్టి ఈ స్టైపెండ్ కనీస అవసరాలకు కూడా సరిపోదన్నారు. ఎంబీబీఎస్, హొమియోపతి వంటి ఇతర వైద్య విద్యా కోర్సుల్లో ఉన్న జూనియర్ డాక్టర్లకు నెలకు రూ. 25000 వరకు స్టైపెండ్ వస్తుండగా వెటర్నరీ జూనియర్ డాక్టర్లకు ఇంత తక్కువ వస్తుంది. ఇతర రాష్ట్రాల్లో 14వేల వరకు స్టైపెండ్ ఇస్తున్నారు. కానీ మన రాష్ట్రంలో పరిస్థితి ఇంత దారుణంగా ఉంది. విద్యార్థులందరి సమస్యలతో పాటు సమాజంలోని సమస్యలన్నింటినీ లింక్ చేసినప్పుడే ఈ సమస్యలకు మూల కారణాలు కనుక్కోగలమని, దానికి వ్యతిరేకంగా పోరాడగలమని, శాశ్వత పరిష్కారాలు సాధించగలమని దిశ సభ్యులు అన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రా యూనివర్సిటీ దిశ విద్యార్థి సంఘం యూనిట్ తరపున వెటర్నరీ జూనియర్ డాక్టర్ల న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలి



గాజువాక,మార్చి 5,ప్రభాతవార్త

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను, పట్టాలను ఇవ్వాలని, ఇళ్ళను నిర్మించు కునేందుకు స్కీమ్‌లకు అనుమతులు ఇవ్వాలని మల్కాపురం సిపిఐ జోన్ డిమాండ్ చేసింది. బుధవారం జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవ కూడలిలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇళ్ల పట్టాలు సొంతగా నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు స్కీం ఇవ్వాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న దరఖాస్తు చేసుకున్న వారందరూ 2025 మార్చి 10వ తేదీన ఉదయం 10 గంటలకు ములగాడ తహసీల్దార్ కార్యాలయానికి రావాలని సిపిఐ పార్టీ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు పిలుపునిచ్చారు. స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండల గ్రామీణ వైద్యులకు పలు వ్యాధులపై వైద్య విజ్ఞాన సదస్సు



పద్మనాభం, మార్చి 5, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో బుధవారం మండల ఆర్.ఎం.పి.వైద్యుల అధ్యక్షుడు ఆర్.అప్పారావు ఆధ్వర్యంలో విజయ నగరం మహీంద్రా ఆసుపత్రి యాజమా న్యం గ్రామీణ వైద్యులకు పలు వ్యాధులపై వైద్య, విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రముఖ వైద్యులు మహీంద్రగిరి మాట్లాడుతూ గ్యాస్ట్రిక్, క్యాన్సర్, స్త్రీల వ్యాధులు, కడుపు నొప్పి,చిన్నప్రేగు వరుపు తదితర వ్యాధులపై ఆయన క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. దీంతో గ్రామీణ వైద్యులు ఆయనను అభినందించారు. అయితే గ్రామాలలో సెల ఫోన్ ద్వారా వైద్యం చెప్పకుండా రోగిని చూసి పరిశీలించి వైద్యచికిత్సలు చేయాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యుడు కనకల జయశంకరకృష్ణ, విజయనగరం జిల్లా గ్రామీణ వైద్య సంఘ అధ్యక్షుడు గెద్ద చిరంజీవి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఖాన్ శాస్త్రీయ కథనాలకు అరుదైన గౌరవం



ఆరిలోవ, మార్చి 5, ప్రభాతవార్త

ఈ ఏడాది జూన్ నెలలో ఫ్రాన్స్‌లోని లియోన్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎఫర్ట్ (యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ఆర్థోపెడిక్ అసోసియేషన్స్ ఇన్ ఆర్థోపెడిక్స్ అండ్ ప్రొమోటాలజీ ) వార్షిక సదస్సులో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, ప్రొఫెసర్ అండ్ హెచ్ఓ డి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ సమర్పిం చిన మూడు శాస్త్రీయ కథనాలకు అరుదైన గౌరవం దక్కింది. యూరోపియన్ సదస్సులో 3 శాస్త్రీయ కథనాలు మౌఖిక ప్రదర్శన కోసం ఆమోదించడం ఇక్కడ పనిచేస్తున్న వ్యక్తికి దక్కిన అరుదైన గౌరవం అని అపోలో యాజమాన్యం తెలిపారు. ఈ కథనాలలో మోకాలి, తుంటి ఆస్టియో అర్థరైటీస్ యొక్క ప్రారంభ దశకు పిఆర్పి మరియు హెచ్ఎ ఇంజక్షన్లు యొక్క రెండు సంవత్సరాల ఫాలో అఫ్ ఫంక్షన్ లో ఫలితాలు చూపించాయని తెలిపారు.

## పల్లా చిన తల్లి ఆధ్వర్యంలో ఘనంగా తిప్పల దేవన్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుక

గాజువాక,మార్చి 5,ప్రభాతవార్త

గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పలదేవన్ రెడ్డి ఏమిలీ జ్వాలా దంపతుల పెళ్లి రోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిం చారు. నియోజకవర్గం వైకాపా మహిళ విభాగం అధ్యక్షురాలు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో బుధవారం తిప్పల దేవన్ రెడ్డి నివాసంలో జరిగిన వేడుకల్లో నియోజకవర్గం వైకాపా శ్రేణులు, బంధువులు,మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. దంపతులు ఇద్దరు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో జీవించాలని, రాజకీయంగా ఉన్నత శిఖరాలను అందుకోవాలని భగవంతుడు వారికి శక్తిని ప్రసాదించా లని శ్రేణులు కోరినట్లు తెలిపారు. దేవన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో లాగే తనపై ఇదే ప్రేమను కొనసాగించాలని, పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైకాపా నాయకులు పల్లా పెంటరావు, మహిళా నాయకులు లక్ష్మి, అన్నపూర్ణ, లావణ్య, కనకలక్ష్మి, కొయ్య భారతి,మహిళల కార్యకర్తలు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## పునః ప్రతిష్టా మహోత్సవానికి సిద్ధమైన బింద్రానగర్ శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం

### 7 నుండి 10 వరకు ప్రత్యేక కార్యక్రమాలు -10న యంత్ర విగ్రహ పూర్ణకలశ ప్రతిష్ఠ, విగ్రహ ఆవిష్కరణ, ప్రాణ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి, అమ్మవారి దర్శనం



మధురవాడ, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని మధురవాడ, మిధిలాపురి ఉడా కోలని, బింద్రానగర్, షిప్ యార్డు లే అవుట్‌లో ఈ నెల 7 నుండి 10 వరకు శ్రీశ్రీశ్రీ విజయగణపతి, ఏకశిల నాగాభరణ, శివలింగం, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి, శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పునఃప్రతిష్టా మహోత్సవములు శాస్త్రోక్తముగా నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్టు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపారు. బ్రహ్మశ్రీ దార్లపూడి సీతారామ శర్మ,బ్రహ్మశ్రీ ఇప్పిలి సాయికిరణ్ శర్మ, బ్రహ్మశ్రీ అర్జింగి జగదీశ్వర్‌ల పర్యవేక్షణ, నిర్వహణలో బ్రహ్మశ్రీ దార్లపూడి సీతారామ శర్మగారి ఆధ్వర్యములో 12 మంది వేద పండితులతో పునః ప్రతిష్టా మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఈ నెల 7వ తేదీ శుక్రవారం సాయంత్రం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పరిషత్, కృచ్ఛ్రత్రయం, పంచగవ్యారాధన, రక్షాసూత్ర పూజధారణ, ఋత్విక్ వరుణ,దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, యాగశాల సంస్కారం, వాస్తు యోగిని క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర మండల మండప ఆవాహనలు, అర్చనలు, అగ్నిప్రతిష్ఠ నీరాజన మంత్రపుష్పం, వేదస్వస్తి, ప్రసాద వితరణతో ఆ రోజు కార్యక్రమం ముగుస్తుంది అని తెలిపారు. రెండవ రోజు శనివారం ఉదయం సుప్రభాతసేవ, వేదపారాయణ, మండవ అర్చనలు, వివిధ హొమములు, వేదపారాయణలతో, మేళతాలములతో, వివిధ సాంస్కృతి కార్యక్రమములతో, బాణాసంచాతో గ్రామ ప్రదక్షిణ అనంతరం క్షీరాదివాసం, ప్రసాద వితరణ జరుపుతారని తెలిపారు. అదే రోజు సాయంత్రం నుండి విశేష అర్చనలు, హొమాలు, శ్రీ మహాలింగార్చన, భేరీ మూర్తులకు అభిషేకం, ధాన్యాదివాసం, పుష్పాదివాసం, అష్టదిగ్బలి,వేదస్వస్తి, తీర్థ ప్రసాద వితరణతో ఆ రోజు కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. మూడవ రోజు ఆదివారం ఉదయం సుప్రభాతసేవ, వేదపారాయణ, హొమములు, సౌర, అరుణ, మంత్రాహనాలు, ఆదివాస హవనములు, సూర్య నమస్కారములు అనంతరం అష్టబంధన కార్యక్రమం, కన్నెపిల్లలచే డాక్టర్ మల్లంపల్లి భద్రకాళీ ఆధ్వర్యంలో మర్దన కార్యక్రమం తదుపరి తీర్థ ప్రసాద వితరణ జరుపుతారని తెలిపారు. అదే రోజు సాయంత్రం అర్చనలు, విశేష హొమములు, కళా హొమములు, శేష హొమములు, పంచశయ్యాదివాసం, చతుర్వేద పారాయణ, అష్టదిగ్బలి, వేదస్వస్తి, తీర్థ ప్రసాద వితరణతో ఆ రోజు కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. నాల్గవ రోజు ఈ నెల 10వ తేదీ సోమవారం సుప్రభాతసేవ, వేదపారాయణ, దీక్షాదారులచే యంత్ర విగ్రహ పూర్ణకలశ ప్రతిష్ఠ, విగ్రహ ఆవిష్కరణ, ప్రాణ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి, అమ్మవారి దర్శనం, అవబృత స్నానం,వేద ఆశీర్వచనం, పండిత సత్కారం జరుగునని తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో మహా అన్న సమారాధ జరుపుతారని తెలిపారు. అదే రోజు సాయంత్రం 5లకు తిరుపతి వాస్తవ్యులు డాక్టర్ మల్లంపల్లి భద్రకాళీచే "దేవి వైభవము" ప్రవచన కార్యక్రమం తదుపరి సాంస్కృత కార్యక్రమము పిల్లలచే జరుపబడునని తెలిపారు. కావున భక్తులు యావన్మంది ఈ విశేష కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలను పొందుతారని ఆలయ అభివృద్ధి కమిటీ కోరారు.

## 70వ వార్డులో స్వచ్ఛత కరువు



గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త

జీవీఎంసీ 70 వ వార్డులో ఎక్కడబడితేఅక్కడ చెత్తదర్శనమిస్తుంది. పాత గాజువాక డ్రైన్ మొత్తం మురుగు చెత్తతో నిండిపోయింది. దీంతో దోమల బెడద ఎక్కువైందని, దుర్వాసన వలన రోగాలు బారినపడుతున్నామని స్థానికులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. పిర్యాదులిచ్చిన పట్టించుకునే నాథుడే కరు వైయ్యాడని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటి కైనా అధికారులు పట్టించుకొని డ్రైనేజీ లను శుభ్రం చేయాలని,అలాగే ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి స్వచ్ఛతగా వార్డ్‌ను తీర్చి దిద్దాలని స్థానికులు కోరుతున్నారు. కాగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సానిటరీ ఇన్స్పెక్టర్ విధులకు దుమ్మా కొడుతూపై అధికారులకు మధ్య వర్తిగా ఉంటూ నాలుగు రాళ్లు వెనుకేసుకుంటున్నాడని ఆరోపణలు వ్యక్తంవుతున్నాయి. ఎప్పుడు జీవీఎంసీ గాజువాక జోన్ 6 కార్యాలయంలో తప్ప వార్డును పట్టించుకునే దాఖలాలు లేవని, అప్పుడప్పుడు వార్డ్‌లో చుట్టపు చూపుకు వస్తుంటాడని పలువురు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా కింద స్థాయి ఉద్యోగులు సైతం విధులను సక్రమంగా నిర్వహిం చకుండా దుమ్మా కదుతున్నారని, అలాంటి సిబ్బంది ఐదుగురు ఆరుగురు ఉంటారని అయితే మస్తరు మాత్రం ఫుల్‌గా ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. అలా దుమ్మా కొట్టి సాలరీ పూర్తిగా తీసుకుంటున్నవారి వద్ద సానిటరీ ఇన్స్పెక్టర్ భారీగా గుంజుతూ జేబులు నింపుకుంటున్నాడని వాదన గట్టిగా విన బడుతుంది. సానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బందిపై నిఘా పెట్టాలని ఈ తంతుపై సిఎంహెచ్ఓ దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని వార్డ్‌ను శుభ్రంగా ఉంచే విదంగా చర్యలు చేపట్టాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి



విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో ఫ్రెండ్స్ రిథీమ్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు చలనచిత్ర గీతాలు, హిందీ చలనచిత్ర గీతాలతో నిర్వహించిన సినీ సంగీత అందర్నీ అలరించింది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, కొలతాలరాజు, భయ్యా శ్రీనివాస్, ఫణిస్వామి నగరానికి చెందిన వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. వక్తలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఇటువంటి సంగీత కార్యక్రమాలతోనే స్వాంతన చేకూరడమే కాకుండా మానసిక చైతన్యం కలుగుతుందన్నారు. ప్రధాన గాయకులుగా ఎంఎస్ మాధవ్ పీవీఎస్ వి ప్రసాద్ వి ప్రభాకర్ సిహెచ్వి సత్యనారాయణ వ్యవహరించగా సత్య శ్రీ, సివి రాజేశ్వరి, పావని, భూమిక, అభినయ్ తదితరులు పలు సినిగీతాలు అలపించి అందరినీ ఆకట్టుకున్నారు. అధిక సంఖ్యలో కళాభిమానులు వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు పాల్గొన్నారు.

## భీమిలి మండలం అవనాం సమీపంలో గల బసవపాలెం

### అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీలో నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ 2025 సదస్సు ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త



అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీలో నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ టెక్ విశిష్టత2025 అనే వైజ్ఞానిక కార్యక్రమం రెండు రోజులపాటు జరగనున్నాయి. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక రంగాలలో ఉద్యోగ అవకాశములు విస్తృత స్థాయిలో అందుబాటులో ఉన్నాయి. పాఠ్య పుస్తకాల్లోని మూల సిద్ధాంతాలు వాటి ప్రయోగాత్మక నైపుణ్యంపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ సాధన కోసము ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమైనది అని ఉద్ఘాటించారు. విద్యార్థులకు తరగతి గదిలో చెప్పే పాఠాలతో పాటు ప్రయోగశాల పరిజ్ఞానం కూడా కీలకం. ఈ ఉత్సవానికి వివిధ కళాశాలలు నుండి సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొని, సుమారు 82 ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టును వాటి ఉపయోగం గురించి అడిగి తెలుసుకు న్నారు. మొదలగు విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సాంకేతిక ఉత్సవంలో టెక్నికల్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రిజంటేషన్స్, ఎక్స్టెంట్ టాక్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంకి అతిథిగా ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ పి సుజాత రిజిస్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ శ్రీకాకుళం. కార్యక్రమానికి గౌరవ అతిధి ప్రొఫెసర్ ఆర్.వి.రాజ కుమార్, డాక్టర్ వెంకటకృష్ణారావు డిపార్ట్మెంట్ ఆఫ్ సిఎస్సి వరంగల్, రెండవ అతిథిగా పి త్రిమూర్తులు రిజిస్టర్ సైంటిస్ట్, జిఎంఎస్టిఎల్ విశాఖపట్నం, గౌరవ అతిధిగా శ్రీకృష్ణ చైతన్య బాసురు వైస్ ప్రెసిడెంట్ ఇంస్ప్రిడ్జ్ ఐటీ సొల్యూషన్ విశాఖపట్నం, ప్రధాన అనుసంధాన కర్తలగా రిటైర్డ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ టి.నారాయణ ప్రొఫెసర్ ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం. డా.భరణి చంద్రకుమార్ డిపార్ట్మెంట్ ఆఫ్‌డబ్ల్యూసి ఈ గీతం యూనివర్సిటీ విశాఖపట్నం, డా.కే.వెంకటకృష్ణారావు డిపార్ట్మెంట్ ఆఫ్ సిఎస్సి వరంగల్, ఈ కార్యక్రమంలో అవంతి రీసెర్చ్ టెక్నాలజికల్ అకాడమీ ప్రిన్సిపల్ డా.పి.గోవింద్, అవంతి కళాశాలల ప్రతినిధి ముత్తమ్ శెట్టి మహేష్, హెచ్ ఆర్ డైరెక్టర్ ఏ చంద్రశేఖర రావు, వైస్ ప్రిన్సిపల్ కే.భాస్కర రావు, అవంతి పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.హెచ్ మల్లేశం దొర, కళాశాల ఏవో జి.అశోక్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, భోదన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## గాదె గెలుపు సామాజిక కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు



నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో అద్భుత విజయాన్ని సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించడం పట్ల పిఆర్‌టియు ఎస్. రాయవరం మండలంలో గల ఉపాధ్యాయులందరికీ మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు పట్నంలో విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. అనంతరం మండలంలో పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో గల రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు . మండలంలో వివిధ ప్రాంతాల్లో గల అనాధలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు భద్రరావు మాట్లాడుతూ శ్రీనివాసులు నాయుడు పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో దీక్షతో ముందుకి పయనించి, సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించగలరని అటువంటి సత్తా ఉన్న నాయకుడని అన్నారు. సమాజంలో గల అన్ని వర్గాలకు సహాయం చేయడంలో పిఆర్‌టియు ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, సమన్వయకర్త సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలపై చర్చ..!

### విజయవంతంగా నిర్వహించేందుకు అందరిని భాగస్వాములు చేద్దాం : అధికారులు, ప్రజాప్రతినిధులు




నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

ఎన్నడు ఊహించిన విధంగా ఈ సారీ ఉత్తరాంధ్ర కలియుగ దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేద్దామని అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు . తొమ్మిదో తేదీ రాత్రి నుంచి జరిగే ఉత్సవాల విజయవంతం పై ఆలయ అధికారులు ప్రధాన పూజారి గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, సీఐ కే. కుమార్ స్వామి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఎస్సై సన్నీ బాబు, ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ దేవస్థానం చైర్మన్లు కొప్పిశెట్టి కొండబాబు, బుజ్జి, ఆకేటి గోవిందరావు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, బిజెపి జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు తదితరులు చర్చించారు. ప్రధానంగా భక్తులు దర్శనాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని చర్చించారు. అందుకు అనుగుణంగా అందరితో మాట్లాడి అందరిని ఉత్సవాల విజయవంతం పై భాగస్వాములు చేద్దామని నిర్ణయించారు. ప్రధానంగా శానిటేషన్ ,వాహనాల పార్కింగ్ ,ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకునే విషయం, క్యూ లైన్ లో దర్శనాలు విషయంలో చిన్నపిల్లలకు ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోనేటట్లు అందరి దృష్టి ఉండాలని మాట్లాడారు. ప్రధానంగా త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, ఇదే కాకుండా పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో ప్రత్యేక దృష్టితో ఉండేటట్లు చూసుకోవాలని పోలీసులకు సూచించారు. గజ ఈతగాళ్లు సిద్ధం చేసే విషయంలో కూడా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఉత్సవాల ప్రాంగణాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు విషయం పైన వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్నదానం తోపాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పంపిణీ చేసే పలు సేవా కార్యక్రమాలపై మాట్లాడారు. ఏది ఏమైనాప్పటికీ ఉత్సవాలను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో ఊహించిన విధంగా ఈ ఏడాది జరగాలని ముందడుగు వేయాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,బుజ్జి తదితరులు పిలుపునిచ్చారు. ముందుగా ఇప్పటికే జరుగుతున్న ఏర్పాట్లు విషయమై ఈవో తో పాటు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు వివరించారు. దర్శనాలకు వచ్చే వీఐపీలు విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని వారికి దర్శనాలు చేయించి పంపించేటట్లు చూసుకోవాలని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణ, గ్రామ కార్యదర్శి ప్రకాష్, తోపాటు జనసేన మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కక్కిరాల సురేష్, తోట అప్పారావు, పిక్కి గంగరాజు, కొప్పిశెట్టి జగదీష్ ,తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు, పల్లా రాంబాబు, కొంకు పూడి దొరబాబు తదితరులు ఉన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామి ముస్తాబు అవుతున్న ఆలయ ప్రాంగణం .!

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త



మార్చి 9వ తేదీ నుంచి పెద్ద ఎత్తున జరిగే ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవా లకు సంబంధించిన అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్వహించేందుకు ఊహించిన విధంగా ఏర్పాట్లు ప్రత్యర్ధన చేస్తున్నారు. ఊహించని రీతిలో ఈ ఏడాది సుమారు రెండు లక్షల మంది వరకు భక్తులు వస్తారని అంచనాలతో ఏర్పాట్లు అందుకు అనుగుణంగా ఆలయ అధికారులు చేస్తున్నారు. లోపల షామియానాలతో సహా టెంట్లు బయట భక్తులకు ఇబ్బందులు ఎదుర్కాకుండా క్యూలైన్స్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉపమాక



జంక్షన్ మొదలుకొని పెద్ద చెరువు బంధుర సరస్సు తోపాటు అన్ని ప్రాంతాల్లో ఉత్సవాలకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. బందు సరస్ వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు లోతు ప్రాంతానికి వెళ్లకుండా నిర్దేశించిన స్థలంలోనే పుణ్య స్థానాలు ఆచరించే విధంగా ఏర్పాటు చేశారు. ఆలయానికి రంగురంగుల అలంకరణతో తీర్చిదిద్దుతున్నారు. ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక శ్రద్ధతో ముందడుగు వేస్తున్నారు. ఎప్పటికప్పుడు ఉత్సవాల విషయంలో అటు అధికారులతోని ఇటు పార్టీ శ్రేణులతోని మాట్లాడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఉత్సవాలకు రాష్ట్ర మంత్రులను, జిల్లా అధికారులను ఆహ్వానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంకా నాలుగు రోజులు ఉండడంతో ఉత్సవంలో వచ్చే భక్తుల కోసం వ్యాపార రంగాలు అన్ని సిద్ధం చేసుకుంటున్నారు అన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ప్రాముఖ్యం కలిగిన మసాలా దినుసులు వ్యాపారులు ఇప్పటికే ఆలయ ప్రాంగాన్ని చేరుకుంటున్నారు.

## విద్యార్థులకు పోటీలు



నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్ పర్యవేక్షణలో సీఐకే. కుమార స్వామి నేతృత్వంలో స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో స్త్రీలు, పురుషులు పాత్ర పైన వివిధ పోటీలను నిర్వహించారు. పెద్ద ఎత్తున విద్యార్థినిలు ఆసక్తి చూపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ఎనిమిదో తేదీన బహుమతులు అందజేస్తామని ఎస్సై సన్నీ బాబు తెలిపారు. ప్రిన్సిపాల్ సువర్ణ ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సౌకర్యానికి కొంత అసౌకర్యం కలగనున్నదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కృష్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. డి ఈ రాజశేఖర్ సూచన మేరకు ఉపమాక పరిధిలో పలు మరమ్మత్తులు కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఇదే కాకుండా ఫీడర్ నుంచి ఆర్డీఎస్ పనుల నిమిత్తం ఈ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని చెప్పారు. వినియోగదారులు గమనించి ఉపమాక తోపాటు రాజయ్యపేట, బోయపాడు, తమ్మయ్యపేట గ్రామస్తులు సహకరించాలని కోరారు.

## మానసిక ఒత్తిడి జయిస్తే మంచి భవిష్యత్తు సాధిస్తాం: వక్తలు




నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

ఎవరైనా మానసిక ఒత్తిడి కి గురికాకుండా దాన్ని జయించేందుకు ప్రయత్నిస్తే తప్పని సరిగా జీవితంలో అనుకున్న స్థానానికి చేరుకోగలుగుతామని పలువురు నిపుణులు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నక్కపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పిఓ శ్రీవిద్య ఆధ్వర్యంలో సూపర్వైజర్ లలిత పర్యవేక్షణలో నక్కపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు మానసిక ఒత్తిడి జయించి దాన్ని ఏ విధంగా అధిగమించవచ్చు అనే విషయం పైన అవగాహన కార్యక్రమాన్ని స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శివయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎన్.బి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి గురవడం వలన ఎటువంటి ఉపయోగం లేదని, దాన్ని ఏ విధంగా దాటవేయవచ్చు అనేది మన చేతిలోనే ఉందని అన్నారు. ఒక్క అడుగు వెనుకకు వేసి ఆలోచిస్తే మానసిక ఒత్తిడి నుంచి జయించగలుగుతామని, ముందుగానే మన తాలూకా రోజువారి విధానంలో సక్రమమైన మార్గంలో నిర్ణయించుకుంటే ఏ ఒత్తిడికి గురికామని, అప్పుడే మనం అనుకున్నది జయించగలు గుతామని అన్నారు. రామకృష్ణ మిషన్ నుంచి వచ్చిన శిక్షణాన నిపుణులు రామకృష్ణ పలు విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ కిరణ్, సీడ్ ఆర్గనైజర్ అమ్మాజీ, రాజబాబు, అమరావతి, అంగన్వాడి టీచర్లు దుర్గారాణి, జయ, అపర్ణ తదితరులు ఉన్నారు.

## చిన్నారులకు పౌష్టికరమైన ఆహారం అందించాలి : సూపర్వైజర్ 'లలిత'




నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న వయసును బట్టి చిన్నారులు బరువు తక్కువ ఉందని గమనించి ఆ పిల్లల తల్లులకు పిల్లలకి ఎటువంటి ఆహారం అందించాలనే దానిపైన సూపర్వైజర్ లలిత పలు ఆహార నియమాలను తెలియజేశారు. బుధవారం స్థానిక వీవర్స్ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ప్రతినెల 5వ తేదీన జరిగే ఈసీసీఈ కార్యక్రమంలో భాగంగా తల్లులకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు దుర్గారాణి, జయలక్ష్మి, మహిళా పోలీసులు పద్మ, ఆశ కార్యకర్త వీసం దేవి తో పాటు వైద్య సిబ్బంది తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## పిఠాపురం అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించిన ఎన్టిపిసి..



అగనంపూడి, మార్చి 5, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గానికి సిఎస్ఆర్ నిధుల కింద రెండు కోట్ల రూపాయలను ఎన్టిపిసి కేటాయించింది, ఈ నిధులు ఆ నియోజకవర్గంలో హాస్పి టల్ అభివృద్ధికి, స్కూలులో కాలేజీలో ల్యాబ్, గ్రామాల్లో సిసి రోడ్లుకి, మౌలిక సదు పాయాలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఎన్టిసిఎన్టి పిసి అధికారులు కాకినాడ చీఫ్ ప్లానింగ్ అధికారుల మధ్య ఒప్పందం జరిగింది. రానా రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనుల వివిధ జిల్లాల్లో కేటాయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం ఏర్పాట్లు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం, జిల్లా, మండల స్థాయిలో ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వీడియో కాన్ఫరన్స్ ద్వారా ఎంపిడిఓలు, మునిసిపల్ కమీషనర్లు, సి.డి.పి.ఓ.లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8న జరగ నున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని సంబం ధిత అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతం చెయ్యాలన్నారు. అదే రోజున మహిళల భద్రత కోసం మహిళా శక్తి యాప్ ను మరియు ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో స్త్రీలు మరియు పిల్లల విభాగాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో కార్యక్రమం జరిగే ప్రదే శాలలో శక్తి యాప్ లోగో ఏర్పాటు చెయ్యాలని యాప్ గురించి మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు ఎస్పీ ఎమ్. దేవ ప్రసాద్ ను ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా జిల్లా, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఈ కార్యక్రమనికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు హెల్త్ చెకప్ చేయాలని, మెడికల్ క్యాంపులు పెట్టాలని, న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి మండలం మరియు యలమంచలి, నర్సీపట్నం మున్సిపాలిటీలలో ఈ కార్యక్రమన్ని నిర్వహించలని తెలిపారు. ప్రతి మండలా నికి ఒక స్వయం సహాయక బృందం సభ్యులకు సన్మానం చెయ్యాలని, జిల్లా స్థాయిలో వివిధ రంగాల్లో విజయవంతమైన మహిళలను సన్మానించాలన్నారు. మహిళా అధికారులు కూడా హాజరుకావాలని, ఈ కార్యక్రమం కోసం మినిట్ టు మినిట్ తయారు చేయాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు ఇవ్వాలని, పీఎంఈజిపి, ఎంఎస్ఎంఈ రుణాలు, పీఎం విశ్వకర్మ, ముద్ర లోన్స్ మంజూరు చేయాలని, ప్రతి పథకం కింద ఆయా బ్యాంకుల పరిధిలో మహిళలకు రుణాలు ఇవ్వాలని, ప్రతి బ్యాంకు కూడా రుణాలు మంజూరు చేయాలని, మంజూరైన రుణాలనుఅంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా లబ్ధిదారులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా అదనపు ఎస్పీ ఎమ్. దేవా ప్రసాద్, ఐసిడిఎస్ పిడి కె.అనంత లక్ష్మి, డిఆర్డిఏ పి.డి. శాచిదేవి, డిఎంహెచ్ఓ డా.పి.రవి కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగ రాజారావు, మెప్మా పిడి ఎన్ సరోజినీ, ఎస్సీ, బిసి కార్పొరేషన్ ఇడిలు పెంటోజీరావు, కె.పద్మ, ఎంపిడిఓలు, సి.డి.పి.ఓ.లు మునిసిపల్ కమీషనర్లు, ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఇసిఎస్ రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కాలేజీలో గ్లోబల్ కెరియర్ కార్యక్రమం

కసింకోట, మార్చి 5, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వారం రోజుల వేడుకల్లో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు బుధవారం కశింకోటలో గల రాజీవ్ గాంధీ ఆర్ఇసి ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో గ్లోబల్ ఛాలెంజ్ – కెరీర్ అవకాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.ఉమా శంకర్ "పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్తు మరియు స్త్రీ శక్తి" అనే అంశంపై మాట్లాడుతూ డిప్లొమా చేసిన విద్యార్థినులకు పరిశ్రమలలో మరియు ప్రభుత్వ రంగ సంస్థల్లో అద్భుత అవకాశాలు వున్నాయని, స్త్రీలు స్వతహాగా శక్తి, యుక్తి, సహణాలను కలిగి ఉంటారని, ఏ రంగంలో అయినా పురుషలకు ధీటుగా రాణించగలరు అన్నారు. ప్రపంచంలో ఎంతో మంది మహిళలు ఉదాహరణలుగా నిలుస్తారని చెప్పారు. వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలబడేలా కృషి చేయాలని సూచనలు చేసారు. సూపర్వైజర్ సుచరిత పౌష్టిక ఆహారం తీసుకోవాల్సిన అవసరం గూర్చి సలహాలు, సూచనలు చేసారు. కళాశాల అసోసియేట్ ప్రిన్సిపల్ కె.శివ, విభాగాధిపతులు రమణకుమార్, గణేష్, జగన్మోహినిలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






## ఉపాధి హామీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త



ఉపాధి హామీ కార్మికులు బకాయి పడ్డ ఆరు వారాల వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం గని శెట్టి మునగపాక మండలం, వెంకటాపురం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో పని ప్రాంతంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గనిశెట్టి మాట్లాడుతూ ఆరువారాలుగా పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి వారం వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని, తట్టకీ పారకి గుణపాంకి డబ్బులు చెల్లించాలని, మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్లు ఉంచాలని డిమాండ్ చేశారు. రోజుకి వేతనం 600 రూపాయలు చెల్లించాలని అన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గని శెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పసుపు రెడ్డి నర్సింగరావు, కడియం పద్మ, పి గోవిందమ్మ, జి నాగమణి, ఎస్ రాము, సిహెచ్. ఆదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి 21వ ఆలయ వార్షికోత్సవం



కసింకోట, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని ఉగ్గినపాలెం గ్రామ శివారు జాతీయ రహదారి వద్ద గల ఉగినపాలెం మాజీ సర్పంచ్ స్వర్గీయ కలగా రామ్ నాయుడు కలగా రామునాయుడు నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ 21వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జనసేన నేత కలగా గోవిందు ఆధ్వర్యంలో స్వామివారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటాలు, భజనలు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ బేబీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనకాపల్లి జనసేన ఇన్చార్జ్ బీమర్శెట్టి రాంకీ, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కాయల మురళి, గొంతెన శ్రీనివాసరావు, వేవి గోపికృష్ణ, అసిరెడ్డి శ్రీనివాసరావు, దొడ్డి నాగేశ్వరరావు, దాడి నాగరాజు, కర్రి సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొని శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం, సాయంత్రం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కలగా అప్పారావు, కలగా రమేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణ.. డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక చర్యలు... ఎస్పీ తుహిన్ సిన్హా



గొలుగొండ, మార్చి 5, ప్రభాతవార్త

మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రణకు... డ్రగ్స్ అక్రమ రవాణా పై కూడా ప్రత్యేకంగా ఉంచి నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. బుధవారం గొలుగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా స్టేషన్లో రికార్డుల ను పరిశీలించి నమోదు అవుతున్న కేసుల వివరాలను ఆరా తీశారు. మహిళా రక్షణ, గంజాయి అక్రమ రవాణా, లా అండ్ ఆర్డర్‌తో పాటు ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఆచరణ పై కూడా పలు సూచనలు సలహాలు అందజేశారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులపై ఉపేక్షించేది లేదని తక్షణ చర్యలకు కేసులు నమోదు చేస్తామని అన్నారు. నమోదవుతున్న కేసు పరిష్కారంపై ఆరా తీశారు. గంజాయి అక్రమ రవాణా జరుగుతున్న మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మైదాన ప్రాంతాల మీదుగా అక్రమ రవాణా జరుగుతున్న గంజాయి నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. ఎస్పి వెంట నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు, సిఐ రేవతమ్మ, ఎస్ఐలు పి.రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

## జి.కోడూరులో శరవేగంగా జరుగుతున్న పారిశుధ్య పనులు



మాకవరపాలెం, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలో జి.కోడూరు పంచాయతీలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతు న్నాయి. పారిశుద్యం అద్వానంగా ఉన్న గ్రామంలో పంచాయతీ సెక్రటరీ చొరవతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు జి. కోడూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మళ్ల జైబాబు (జగన్నాధరావు) తెలిపారు. కోడూరు పంచా యతీలో ఇంతవరకు పంచాయతీ పాలకులు నిర్లక్ష్యంతో పారిశుద్యం మరుగున పడిందన్నారు. కోడూరు ప్రజలు సహకారంతో గ్రామంలో అవసరమై న అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు జైబాబు అన్నారు. జేసీపీ సహకారం పారిశుద్యం పూర్తి స్థాయిలో చేపట్టడం జరిగిందని జైబాబు తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలి

కసింకోట, మార్చి 5, ప్రభాతవార్త




రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జేఏసీ పిలుపు మేరకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాలు, పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్లుకు మినిమం టైం స్కేలు వర్తింపచేయాలని బుధవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ అధ్యక్షుడు తట్టా కృష్ణ మాట్లా డుతూ సమ్మె కాలపు ఒప్పందాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గత 13 సంవత్సరాల నుండి పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ఈ ఉద్యోగులపై సీత కన్ను వేస్తున్నాయని వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ఉద్యోగాలను ప్రభుత్వం గుర్తించి మినిమం స్కేలు వర్తింపచేయాలని ప్రభుత్వా న్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు ఝాన్సీ. వసంత, రామలక్ష్మి, లక్ష్మణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ

### ఐటిడి ఏ ఇన్చార్జి పి ఓ, జె.సి డా. ఎం.జె. అభిషేక్ గౌడ



పాడేరు,మార్చి5, ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువతకు సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఐటిడి ఏ ఇన్చార్జి పి. ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 100 మంది గిరిజన యువతకు వేపగుంట యూత్ శిక్షణా కేంద్రంలో శిక్షణ అందిస్తామన్నారు. ఈ నెల 6వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఐటిడి ఏ కార్యాలయంలో దరఖాస్తులు పంపిణీచేసి స్వీకరిస్తమన్నారు. 13వ తేదీన దరఖాస్తులు స్వీకరణ గడువు ముగిస్తుందన్నారు 14,15 35 హాలుటికెట్లు జారీ చేస్తారన్నారు. 16 వతేదీన దరఖాస్తు చేసిన అభ్యర్థులకు మొదటి స్క్రీనింగ్ టెస్టు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి స్ట్రీనింగ్ టెస్టులో అర్హత సాధించిన అభ్యర్థులకు 20వ తేదీ నుండి 22 వరకు రెండవ స్క్రీనింగ్ టెస్టుకు హాలు టికెట్లు జారీ చేస్తారని పేర్కొన్నారు.పాడేరు ఐటిడి ఏ పరిధిలోని డిగ్రీ ఉత్తీర్ణులైనజె.సి నిరుద్యోగ గిరిజన యువతకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాడేరు గిరి కైలాస క్షేత్రంలో ఉగాది ఆధ్యాత్మిక సామాజిక సేవ పురస్కారాలు- 2025

### ప్రఖ్యాత కూచిపూడి నాట్య ప్రదర్శన..సాంస్కృతిక కార్యక్రమాలు:

పాడేరు,మార్చ్5,ప్రభాతవార్త:



తెలుగు సంవత్సరాది, ఉగాది శ్రీ విశ్వవసునామ సంవత్సర ఉగాది వేడుకలు గిరి కైలాస క్షేత్రంలో పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం లో ఈనెల 30 వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గం నుంచి 7-30 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామనీ ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పేర్కొన్నారు.ఉగాది సందర్భగా ఆలయంలో ప్రధాన ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని అయన తెలిపారు. ఇందులో భాగంగా రుపంచాంగ శ్రావణం, ఉగాది ఆధ్యాత్మిక సేవ పురస్కారాలు. ప్రఖ్యాత కూచిపూడి నాట్య ప్రదర్శన, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి, శివ ఆశీర్వచన కార్యక్రమం,ఉగాది పచ్చడి ( ప్రసాదం) పంపిణీ,భక్తులకు అల్పాహారం.శ్రీ భగవద్గీత- శ్లోక పఠన పోటీలు చిన్నారులతో నిర్వహించనున్నామనీ ధర్మకర్త సింహాచలం నాయుడు తెలిపారు.ఉగాది ఆధ్యాత్మిక సామాజిక సేవ పురస్కారాలు- 2025 కార్యక్రమం ఆధ్యాత్మిక సేవా బృంధం - ఆలయ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించనున్నామనీ ధర్మకర్త తెలిపారు..ఉగాది ఆధ్యాత్మిక సామాజిక సేవ పురస్కారాలు కార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, కొట్టగుల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయాల్లో ఫీడింగ్ గదులు




డుంబ్రిగుడ, రూరల్, మార్చి 05ప్రభాత వార్త :

ప్రభుత్వ కార్యాలయాల్లో శిశువుకు పాలిచ్చే గదులను మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేశారు. స్థానిక సీడీపీవో నీలిమ సిబ్బందితో మండల పరిషత్తు, తహసీల్దార్ కార్యాలయాల్లో ఫీడింగ్ గదులను ఏర్పాటు చేశారు ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు, కార్యాలయ పనుల నిమిత్తం వచ్చే బాలింతలకు ప్రత్యేకంగా ఫీడింగ్ గదులను ప్రభుత్వం ఆదేశాలతో కేటాయించారు. ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో ప్రేమ్సాగర్, ఐసీడీఎస్ సూసర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## 41వ రోజుకు చేరిన దీక్ష

డుంబ్రిగుడ, రూరల్,మార్చి 05ప్రభాత వార్త :



ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయానికి భూములిచ్చిన గిరిజనులు చేపట్టిన ఆందోళన దీక్ష 41వ రోజుకు చేరుకుంది. బాధితగిరిజనులు రాంచందర్, డొంబు మాట్లాడుతూ నెల రోజులుగా ఉపాధి కల్పించాలని దీక్ష చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో భూములిచ్చి రోడ్డున పడ్డామని ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత గిరిజనులు దీక్షకు మాజీ ఎంపీటీసీ రాందాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరాశురాం సంఘీభావాన్ని ప్రకటించారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ దినోత్సవం




అరకులోయ, మార్చి 5, ప్రభాత వార్త :-

అరకలోయ కొండవీధి అంగన్వాడి కేంద్రంలో బుధవారం పూర్వ బాల్య దశ సంరక్షణ విద్య ( ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ) దినోత్సవం ఘనంగా జరిగింది. ఈసీసీఈ దినోత్సవ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి విచ్చేసిన తల్లిదండ్రులకు చిన్నారుల ప్రతిభ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ పిఓ శారద మాట్లాడుతూ 2030 నాటికి దేశవ్యాప్తంగా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య, పిల్లల సమగ్ర అభివృద్ధి, సంరక్షణ అందరికీ సాధ్యమైనంత తొందరగా అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రం చిన్నారులను ఆకర్షించేలా రకరకాల బొమ్మలు, వస్తువులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అరుణశ్రీ,, అంగన్వాడి కార్యకర్త దురియా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## దిశ చూపించారు.. దూరం మరిచారు..!

### అన్నవరంలో సిగ్నల్ బోర్డు తీరుపై ప్రయాణికుల ఎద్దేవా ...




చింతపల్లి,మార్చి 5 ప్రభాతవార్త.

'దిశ చూపించారు, కానీ దూరం మరిచారు ' అంటూ మండలంలోని అన్నవరంలో ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేసిన గ్రామాలకు వెళ్లే మార్గం, కిలోమీటర్లు చూపించే బోర్డు తీరుపై ప్రయాణికులు ఎద్దేవా చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేసిన ఈ బోర్డులో దిశ చూపించారు కానీ, ఏ గ్రామం ఎంతెంత దూరంలో ఉందో తెలిపే విధంగా కిలోమీటర్లు రాయడం మరిచారు. దీంతోఅధికారుల తీరుపై వాహన చోధకులు సెటైర్లు వేస్తున్నారు.

## జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### చింతపల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి. చంద్రశేఖర్.



చింతపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి .చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక పశుసంవర్ధక కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఈనెల ఒకటి నుండి ప్రారంభించామన్నారు. ఈ రెండు టీకాలను ఉచితంగా రైతుల పశువులకు వేయడం జరుగుతుందన్నారు. అలాగే 75% సబ్సిడీతో పశు భీమా పథకం నిధులను ప్రతి కేంద్రానికి మంజూరు చేయడం జరిగిందనిఅన్నారు. రైతులందరూ పశువులకు భీమా చేయించుకోవాలని సూచించారు. ఈ భీమా పథకంలో భాగంగా ఆడ, మగ నాటు పశువులకు 15 వేల రూపాయలు, శంకర్ జాతి కి చెందిన పశువులకు 30 వేల రూపాయలు బీమా చేయడం జరుగుతుందన్నారు. భీమా విలువలను 75% ప్రభుత్వం చెల్లిస్తుందని, 25% రైతులు భరించాలన్నారు. సకాలంలో పశువులకు టీకాలు వేయించి వ్యాధులను నిర్మూలన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే గాలికుంటు వ్యాధి, బ్రూస్ ఎల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు పూర్తి ఉచితంగా చేయడం జరుగుతుందని దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. శాలిని, డాక్టర్. దమయంతి, సచివాలయ సహాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## 8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

### వర్చువల్ లో జిల్లా అధికారులను ఆదేశించిన మంత్రి సంధ్యారాణి:

పాడేరు,మార్చ్5, ప్రభాతవార్త:



ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురష్కరించుకుని జిల్లాలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డా. ఎం జే అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో జేసి మాట్లాడుతూ నియోజకవర్గం ఫరిధిలో ప్రతి ఐటిడిఎలో, అదేవిధంగా మండల స్థాయిలో కూడా నిర్వహించాలని అయన సూచించారు.జిల్లా ప్రధాన కేంద్రంలో కనీసం మూడు వేల మందితో సమావేశం ఏర్పాటు చేయాలని, వివిధ రంగాలలో నిష్ణాతులను, ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి వారిని సత్కరించాలని జెసి సూచించారు.వివిధ పథకాల లబ్ధిని అందజేసేందుకు లబ్ధిదారులను గుర్తించి వారికి బ్యాంక్ లింకేజ్, రుణాల మంజూరు ఉత్తర్వులు, చెక్కులు అందజేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న కార్యక్రమం ముఖ్యమంత్రి ప్రసంగాన్ని లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో ఎంపిడిఓలు మండల సమావేశ మందిరాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున మహిళలను భాగస్వామ్యం చేయాలన్నారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులను,మహిళా ప్రజా ప్రతినిధులను,వివిధ రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళలు, ఎస్ హెచ్ జి మహిళలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో పని చేస్తున్న మహిళలు మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి విజయగాధలు వినిపించి అందర్నీ చైతన్య పరిచి మహిళా సాధికారత వైపు ప్రోత్సహించాలని జేసి అభిషేక్ గౌడ కోరారు. ముందుగా అమరావతి నుండి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించాలని, మహిళా రక్షణ, భద్రత, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి తెలియజేయాలని మంత్రి సంధ్యారాణి సూచించారు. గత ఐదేళ్లుగా మహిళలు నిర్లక్ష్యానికి గురయ్యారని ఆమె తెలిపారు. అదేవిధంగా మార్చి 8వ తేదీ నుండి ఫైలట్ ప్రాజెక్ట్ గా ప్రారంభ%శీ% కానున్న టైలరింగ్ శిక్షణపై అవగాహన కల్పించాలని, భవిష్యత్తులో వారికి అందించబోయే లబ్ధిని తెలియజేయాలని మంత్రి సూచిచారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే. పద్మలత, ఐసిడిఎస్, డిఆర్ డిఎల పిడిలు ఎన్.సూర్యలక్ష్మి, వి. మురళి, గిరిజన సంక్షేమ ఇంచార్జి డీ డీ ఎల్. రజని, డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషా, ఎల్ డి ఎం. మోతు నాయుడు, పరిశ్రమల అధికారి జి. రవి శంకర్, డిపిఆర్ఓ పి. గోవింద రాజులు, తదితరులు పాల్గొన్నారు.

## శహభాష్ ఎంవివి.. వెల్ పికప్,కీప్ ఇట్ అప్..!

### జిసిసి మాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్ కు మంత్రి లోకేష్ బాబు కితాబు



కొయ్యూరు మార్చి 5 ప్రభాతవార్త

మంచి పనితీరు కనబరిచి ఎమ్మెల్సీ గెలుపుకై చేసారంటూ, ఇదే పనితీరును ఇలాగే కొనసాగించి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని జిసిసి మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ ను ఉద్దేశించి రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు అభినందించినట్లు తెలియ వచ్చింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కూటమి అభ్యర్థి యైన పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం రాజనగరం నియోజవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అబ్జర్వర్ గా నియమితులైన జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ విశేష కృషి చేయడంతో ఈ మేరకు రాష్ట్ర విద్య ,ఐటీశాఖామాత్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యైన నారా లోకేష్ బాబు అభినందించినట్టు ఎం వి వి ప్రసాద్ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ బాబు కు పాడేరు నియోజవర్గంలో ఉన్న వివిధ ప్రధాన ప్రజా సమస్యలగూర్చి, అలాగే పాడేరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ బలోపేతంకై చేస్తున్న కార్యక్రమాల గూర్చి ఎం వి వి ప్రసాద్ వివరించినట్టు తెలిపారు.

## రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం



పాడేరు,మార్చ్5,ప్రభాతవార్త:

జాతీయ ఆరోగ్య మిషన్ "రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం (అర్ బి ఎస్ కె) మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో ఒకరోజు ఓరియంటేషన్ ప్రోగ్రాం పాడేరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సమావేశ మందిరంలో బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.జమల్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాకుండా మన అందరి బాధ్యత అయన అన్నారు. దీనిపై సమాజం జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాల స్వస్థ కార్యక్రమం నుండి ఉదయ్ కుమార్ సైకాలజిస్ట్ సందేశాన్నిస్తూ ఈరోజుల్లో పిల్లలు పలు లైంగిక వేధింపులకు గురి అవుతున్నారని వీటి నుండి పిల్లలను ఏ విధంగా అప్రమత్తం చేయాలో అని పూర్వకాలంలో ఉమ్మడి కుటుంబాలుగా ఉండేవని నేడు స్వతంత్ర కుటుంబాలుగా జీవించటం వలన పిల్లలు ఎదుగుదలకు సరైన పిల్లల ఎదుగుదలకు సరైన విషయాలు బోధించడం లేదన్నారు. పిల్లలకు ఏది మంచో, ఏది చెడు స్కూల్ టీచర్స్ తెలియజేయాలని చాలా విషయాల మీద పిల్లలను కాపాడుకోవడం ఎలా అనేదాని మీద అనేక విషయాలు అయన అవగాహన పరిచారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ ఆఫీసర్స్, వైద్యాధికారులు, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్, ఎ టి డ బ్ల్యూ ఓ లు,సేవా శిక్ష అభియాన్,ప్రోగ్రాం ఆఫీసర్, చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్, ఆర్.బి.ఎస్.కే మెడికల్ ఆఫీసర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా సరే ప్రజల చూపు కూటమి పార్టీ వైపు:

### రాష్ట్ర జీసీసీ చైర్మన్. కిడారి. శ్రావణ్ కుమార్:



పాడేరు,మార్చ్5,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ శివలింగ పురం గ్రామం లో అనంతగిరి మండల నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడిన అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జీసీసీ చైర్మన్. కిడారి శ్రావణ్ కుమార్. ఈ సందర్భం గా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం లో జరిగిన పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించిన పట్టభద్రుల అందరికీ ధన్య వాదములు తెలిపారు. కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని దావూస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరి ఉన్నారని. ఉద్యోగస్తుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం నమ్మకం ఉంచి ఎమ్మెల్సీ అభ్యర్థిల గెలుపుకు ప్రతి ఒక్క పట్టా భద్రుడు కృషి చేశారు అని అన్నారు. వాళ్ల నమ్మకాన్ని వమ్ము చైయకుండా పని చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, వైస్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అప్పారావు ,క్లస్టర్ ఇంచార్జ్ జోగులు నిర్మల యూనిట్ ఇంచార్జులు బిడ్డ లక్ష్మణ్, దేముడు, సుందరరావు, నేగలీ సమర్థి ,దొన్ను హరి ,బూత్ ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ దేముడు, మాజీ సర్పంచ్ దొన్ను,మాజీ సర్పంచ్ దొన్ను, టీడీపీ నాయకులు వీరమల్లు, శివ, సన్ని బాబు, తిరుపతిరావు, శ్యామ్, మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 9వ తేదీన పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ తేదీల ఖారారుకు సమావేశం

పాడేరు,మార్చ్5,ప్రభాతవార్త:



పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో పాడేరు శాసనసభ్యులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన ఈ నెల9 వ తేదీ ఆదివారం సాయంత్రం మూడు గంటలకు పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి జాతర మహొత్సవాలు తేదీలు ఖరారు చేసేందుకు సమావేశం ప్రకటన మరియు ఉత్సవ కమిటీ ని ప్రకటన చేయుట గురించి సమావేశం నిర్వహించ నున్నామనీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున పూర్వ ఆలయ కమిటీ చైర్మన్లు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిలు,గౌరవ ఆలయ నిర్మాణంలో ప్రధాన భాగ్యస్వాములు వారి కుటుంబ సభ్యులు, గిరిజన సంఘాలు,ఉద్యోగ సంఘాలు,వ్యాపార సంఘాలు, పాడేరు గ్రామ పెద్దలు, పాడేరు పుర ప్రజలు, పత్రిక విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ సమావేశానికి విధిగా హాజరై విజయవంతం చేసి పలు సలహాలు సూచనలు చేయాలనీ ఆలయ ప్రధాన కార్యదర్శి కోటిబాబు కోరారు.

## చింతపల్లి ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



### డి సి హెచ్ ఎస్. కే. లక్ష్మి.

చింతపల్లి మార్చి 5 ప్రభాతవార్త.



అల్లూరి సీతారామరాజు జిల్లా డిసిహెచ్ఎస్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా డాక్టర్. కే లక్ష్మి చింతపల్లి ఏరియా ఆసుపత్రిని బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలను గూర్చి నేరుగా రోగుల వద్దకే వెళ్లి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ లో అందుతున్న రక్త పరీక్ష వివరాలను ఎస్ ఎన్ సి యు లో అందుతున్న సేవలను ఆసుపత్రి సూపర్డెంట్ ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులతోను మరియు సిబ్బందితోను విడివిడిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రత్యేక వైద్యుల నియామకం కొరకు కమిషనర్ తో మాట్లాడుతానని చెప్పడం జరిగింది. తర్వాతనూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రికి వెళ్లి, ఆసుపత్రి ఎప్పటికీ అందుబాటులోకి వస్తుందని ఇంజనీర్ నీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ ఇందిరా ప్రియాంక, డాక్టర్. రుక్మిణి, డాక్టర్. భారతి, డాక్టర్. ప్రభావతి, డాక్టర్. లావణ్య, డాక్టర్. చంద్రశేఖర్, డాక్టర్ సాయి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నెలాఖరికల్లా వందశాతం ఇంటి పనులను వసూలు చేయాలి

### పాడేరు డి ఎల్ పి ఓ కుమార్.

చింతపల్లి మార్చి 5 ప్రభాతవార్త.



మార్చి నెలాఖరు నాటికి 100% ఇంటి పనులను వసూలు చేయాలని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి వచ్చిన ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో యూఎస్ వి శ్రీనివాస్ రావు తో కలిసి పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీలు వారీగా ప్రస్తుతం ఉన్న గ్రామాలు జనాభా వారికి ఉన్న తాగునీటి వనరులు వంటి అన్ని అంశాల పైన సమగ్రంగా వివరాలు సేకరించాలన్నారు. వేసవిలో తాగునీటి కి ఇబ్బందులు ఎదురయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి ,వాటికి అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పన్నుల వసూళ్లలో పాడేరు డివిజను చాలా మందకొ డిగా ఉన్నాయన్నారు. పంచాయితీలకు ఆదాయం వచ్చే ఇంటి పనుల వసూలు పట్ల కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 10 నాటికి 50% మార్చి నెలకరునాటికి 100% పన్నులను వసూలు చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. బయోమెట్రిక్ ఆధారంగానే వీరికి వేతనాలు చెల్లిస్తామని డి ఎల్ పి ఓ కుమార్ తెలిపారు.

## పీహెచ్ సీని సందర్శించిన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి

గొలుగొండ, మార్చి 5, ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రామింగ్ అధికారిని డాక్టర్ ప్రశాంతి బుధవారం సందర్శించారు. ముందుగా ఆసుపత్రి మొత్తం పరిశీలించి రోగులతో మాట్లాడారు. అనంతరం అన్ని రికార్డులను తనిఖీ చేసి అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అలాగే జోగంపేట హెచ్‌డబ్ల్యుసిని సందర్శించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండింటిలోనూ ఎన్‌సిడి 3.0 సర్వే గురించి ఆరా తీశారు, ఎన్‌సిడి స్క్రీనింగ్‌కు సంబంధించి ఇంటి సందర్శనలు కూడా కుటుంబ సభ్యులతో సంకర్షణ చెందాయి. యూపిఐ సెషన్ సైట్ అందుబాటులో ఉందని అన్నారు. హెచ్‌డబ్ల్యుసి అన్ని రికార్డులు ధ్రువీకరించామని, ఎన్సిడి సర్వేపై పలు సూచనలు అందజేశారు కార్యక్రమంలో డా.శ్యాంకుమార్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో నాటు సారా దుష్ప్రభావాలపై కళాజాత ద్వారా అవగాహన



పాయకరావుపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త

నాటుసారా వలన కలిగే అనర్థాలు, దుష్ప్రభావాలను స్థానికులకు వివరిస్తూ బుధవారం పాయకరావుపేటలో కళాజాత (బుర్రకథ) కార్యక్రమం నిర్వహించారు. పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ జి.శ్రీనివాసు ఆధ్వర్యంలో ఈ కళాజాత కార్యక్ర మం జరిగింది. గ్రామసభ నిర్వహించి స్థానికులకు నాటు సారా వల్ల కలిగే దుష్ప్రవాలను సిఐ శ్రీనివాసు వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐ శ్రీనివాసు మాట్లాడుతూ నాటుసారా అమ్మినా, తయారు చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. నాటుసారా సంబంధిత ఫిర్యాదుల కొరకు14405 టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను నాటుసారా రహితంగా తయారు చేసేందుకు ప్రభుత్వం 'నవోదయం 2.0' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని, ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మహిళా పోలీసులు, జెడ్పిటిసి లంక సూర్యనారాయణ, గ్రామ పెద్దలు పెదపాటి మేఘరంజన్, కశింకోట సత్తిబాబు, గంపల చినరాజు, ఇంజరపు సూరిబాబు, గారా చంటి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులను, రైతులను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




నర్సీపట్నం,మార్చి 5,ప్రభాతవార్త

నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీల తో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆఫీసులో డిటీకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెలుగుల అర్జునరావు, మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ తో రైతాంగానికి, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి, వ్యవసాయ కార్మికులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు రూ.700 కూలీ ఇవ్వాలని, ఉపాధి పని యంత్రాలతో కాకుండా మనుషులతో చేయించాలని, వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. ఎండాకాలంలో ఉపాధి హామీ కూలీలకు టెంట్లు, నీళ్లు, మజ్జిగ మెడికల్ కిట్లు సదు పాయం కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన వృద్ధులైన వ్యవసాయ కార్మికులకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు, నల్లబిల్లి. శ్రీరామ్ మూర్తి, ఎం.భాస్కరరావు, రైతు సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మర్రి బాబులు, మేకా సత్యనారాయణ, డి.రాంబాబు, ఎల్వి.రమణ, శెట్టి పైడియ్య, ఆదిరెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభ పోస్టర్ల ఆవిష్కరణ



నర్సీపట్నం, మార్చి 5,ప్రభాతవార్త

నర్సీపట్నం జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్లను బుధవారం విడుదల చేశారు. గణేశ్ మాట్లాడుతూ ఈ ఆవిర్భావ సభకు భారీగా జన సేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మారిశెట్టి రాజా, అశ్విన్, బైనా మురళి, గణేష్, ప్రగాఢ చినబాబు, కర్రి సంతోష్, నాని, కిరణ్, లంక వీరపాత్రుడు, చిరంజీవి శ్రీను, నాలుగు మండలాల జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ని కలిసిన నర్సీపట్నం నియోజవర్గం ఇంచార్జ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర



నర్సీపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

విజయవాడ అమరావతి సచివాలయంలో రాష్ట్ర జనసేన పార్టీ పిఎసిఎస్ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నాదెండ్ల మనోహర్‌ని బుధవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజక వర్గం ఇంచార్జ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర మర్యాదపూర్వకంగా కలిసి నియోజక వర్గంలో గల పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. మనోహర్ 14న జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు.

## మేడిశెట్టి వరప్రసాద్‌కు 10 వేలు ఆర్థిక సహాయం అందజేసిన శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్

పాయకరావుపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త



మండలంలోని వెంకటనగరం పంచాయతీ, రాజా నగరం గ్రామానికి చెందిన మేడిశెట్టి వరప్రసాద్ ఇటీ వల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న శ్రీ స్ఫూర్తి ఫౌండే షన్ బుధవారం మేడిశెట్టి వరప్రసాద్‌కు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (ఎన్ఎస్ఆర్), ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరు కేజీలు గంజాయి పట్టివేత



కసింకోట, మార్చి 5, ప్రభాతవార్త

కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు ఆదేశాల మేరకు కసింకోట ఆర్టిసి బస్సు స్టేషన్లో 6 కేజీల గంజాయితో ఒక వ్యక్తిని ఎస్సై మనోజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సూర్యరావు, కానిస్టేబుల్ రాజశేఖర్, మహేష్ నేతృత్వంలో పట్టుకున్నట్టు తెలిపారు. ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం కసింకోట ఆర్టీసీ బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, తమిళనాడు రాష్ట్రం దిడింగ గల్ జిల్లాకు చెందిన నిందితుడు యువ రాజా చిన్ని స్వామి పోలీసులు చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అప్రమాత్తమై నిందితున్ని పట్టుకున్నట్టు తెలిపారు. అతను వద్ద రెండు కేజీలు చొప్పున మూడు ప్యాకెట్లు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గంజాయిని పాడేరు నుండి కొనుగోలు చేసినట్టు పోలీసులు అంగీకరించాడని తెలిపారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ ఎ.స్వామినాయుడు ఆదేశాల మేరకు, ఎస్ఐ మనోజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సూర్యరావు, కానిస్టేబుళ్లు మహేష్, రాజశేఖర్ నేతృత్వంలో కశింకోట ఆర్టీసీ బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో, తమిళనాడు రాష్ట్రం, దిండిగల్ జిల్లాకు చెందిన నిందితుడు యువరాజా చిన్నస్వామి గంజాయితో ఉండగా, పోలీసులను చూసి పారిపేందుకు ప్రయత్నించాడు. పోలీసులు నిందితున్ని పట్టుకొని అతని వద్ద నుండి 6 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడు పాడేరు ఏజెన్సీ నుండి గంజాయిని కొనుగోడు చేసినట్లు పోలీసుల వద్ద అంగీకరించాడని చెప్పారు. అతనినీ అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు చెప్పారు.

## గొనగాల కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నేత వీసం

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని పెద్దదొడ్డిగళ్ళు శివారు మాజీ ఎంపిటిసి గొనగాల రామకృష్ణ కుటుంబాన్ని రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ పరామర్శించారు. రామకృష్ణ తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న రామకృష్ణ ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు పరామర్శించిన వాటిలో ఎంపీటీసీ సభ్యులు గొర్ల గోవిందు, ఉప్మాక మాజీ సర్పంచ్ మన బాల తాతారావు ఉన్నారు.

## ఎస్.నర్సాపురం జెడ్పీ హై స్కూల్ భూమిని సర్వే చేసి, ఆక్రమణలను తొలగించాలి



పాయకరావుపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని ఎస్ నర్సాపురం జెడ్పీ హై స్కూలుకు చెందిన భూమి ఆక్రమణకు గురైందని, రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలకు చెందిన భూమిని సర్వే చేసి, ఆక్రమణలను తొలగించి సంబంధిత భూమిని పాఠశాలకు అప్పగించాలని పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ మాసా ఈశ్వరరావు బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పాఠశాలకు చెందిన భూమిని కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకొని అమ్మకాలు కూడా చేశారని ఈశ్వరావు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ఈ భూమిని వెంటనే సర్వే చేయించి రికార్డుల ప్రకారం సరిహద్దులతో సహా పాఠశాలకు అప్పగించాలని రెవెన్యూ అధికారులను కమిటీ ఛైర్మన్ ఈశ్వరావు కోరారు.

## సెంట్రల్ జైల్లో ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

ఆరిలోవ, మార్చి 5, ప్రభాతవార్త




మార్చు 3వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ వారి ఇంటర్మీడి యట్ కోర్సు పబ్లిక్ పరీక్షలు విశాఖ కేంద్రకారాగారం నందు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది విశాఖపట్నం సెం ట్రల్ జైలు నుండి 10 మంది ముద్దా యిలు రెగ్యులర్ గాను, 5 మంది ముద్దా యిలు సప్లమెంటరీకి గాను ఇంటర్మీడి యట్ కోర్సుకు రిజిస్ట్రేషన్ అయ్యారు. వీరిలో 4 ముద్దాయిలు రాజమండ్రి జైలుకు ట్రాన్సర్ అవ్వడంతో వారు హాజరు కాలేదు. మిగిలిన 11 మంది ముద్దాయిలు కేంద్రకారాగారంలో పరీక్షలకు హాజరవు తున్నారు. వీరికి పరీక్షలు నిర్వహించడానికి (ఏపిఓఎస్ఎస్) ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ నుంచి సిఎస్, డిఓ, పరీక్ష పరిశీలకుడు విధులు నిర్వహిస్తున్నట్లు జైల్ పర్యవేక్షణ అధికారి ఎం.మహేష్ బాబు తెలిపారు.

## ఎట్టకేలకు పద్మనాభం జిల్లా పరిషత్ రహదారి బంగ్లాకు మరమ్మత్తులు



పద్మనాభం, మార్చి 5, ప్రభాతవార్త

పద్మనాభం జంక్షను సమీపంలో విజయ నగరం రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ రహదారి బంగ్లాకు అధికారులు ఎట్టకేలకు మరమ్మ త్తులు చేపడుతున్నారు. ఇది చాలా రోజుల నుండి అధ్వాన్నంగా ఉండిపోవడంతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి దీని మరమ్మత్తులకు జిల్లా పరిషత్ నుండి విడుదల చేయించిన సుమారు ఐదు లక్షల రూపాయల తో మరమ్మత్తులు చేసినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ చెప్పారు. ఈ బంగ్లాను అన్ని విధాల ఆధునీకరిస్తారని అన్నారు. అలాగే శిధిలమైన ప్రహారీ గోడ ప్రధాన గేటును కూడా పునరుద్దిస్తారని అన్నారు.నెలరోజులలో ఈ బంగ్లాను అందంగా తీర్చిదిద్దితారని ఆయన అన్నారు.

## వేలాడుతున్న విద్యుత్ లైన్లతో రైతులు ఆందోళన



గొలుగొండ, మార్చి 5, ప్రభాతవార్త

పంట పొలాలకు ఏర్పాటుచేసిన విద్యుత్తు లైన్లతో రైతులు పలు అవస్థలకు గురవు తున్నారు. లైన్లు చేతులు తాకేలా ఉండడంతో ఏప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని కర్రలతో వేలాడుతున్న లైనులకు సరిచేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చోద్యం పరిధిలో రైతు లకు అందించిన విద్యుత్ కనెక్షన్ వైర్ల వేలా డుతూ దర్శనమిస్తున్నాయని రైతులు చెబు తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో తామే కర్రలను దన్నులుగా ఏర్పాటు చేసి ఉండి ఎటువంటి హాని కలగకుండా చూసుకుంటున్నామని చెబుతున్నారు. ఈ సమస్యపై రైతు మద్దపు భాస్కరరావు విలేకరుల దృష్టికి వేలాడుతున్న వైర్ల విషయాన్ని తీసుకువచ్చారు. విద్యుత్ వైర్లు కిందకి వేలాడుతూ ప్రమాద భరితంగా ఉండడంతో ప్రాథమికంగా ఎటువంటి ప్రమాదాలు జరగకూడదని ఉద్దేశంతో ఆ రైతే కర్రల సహాయంతో వైర్లను నిలబెట్టుకున్నాడు. వ్యవసాయ భూములకు వెళ్లే ఏ సమయంలో ఏ ప్రమాదం ఎదురవుతుందని భయంతో పొలంలో ఉండాల్సి వస్తుందని భాస్కర్ రావు భయాందోళన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కిందకు వేలాడుతున్న విద్యుత్ వైర్లను కరెంటు స్తంభాల నుంచి సరిచేయాలని కోరుతున్నారు.

## ఆర్ జి క్రియేషన్ ఆధ్వర్యంలో నూతన సినిమా ప్రారంభం



గాజువాక,మార్చి 5,ప్రభాతవార్త

ఆర్ జి క్రియోషన్ సినిమా యూనిట్ ఆధ్వర్యంలో నూతన చిత్రం ప్రారంభం వేడుకలు ఘనంగా జరిగాయి. గాజువాకలోని వంటిల్లు వద్ద నున్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ప్రారంభమైన మొదటి షెడ్యూల్‌కు సినీ నటులు, నిర్మాత 45వ వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు క్లాప్ కొట్టారు. ఈ సినిమాకు కథ, మ్యూజిక్, స్క్రీప్లే డైరెక్షన్ యువదర్శకులుగుడివాడరాము వహిస్తున్నారని నిర్మాతగా కాకినాడ ఈశ్వర్రావు, సహ నిర్మాతగా మామిడి కవిత వ్యవహరిస్తున్నారని నిర్మాత కాకినాడ ఈశ్వరావు తెలిపారు. ఇంకా పేరు నిర్ణయించలే దని, సింగిల్ షెడ్యూల్‌లో సినిమా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు వస్తుందని ఈశ్వరరావు తెలిపారు. విశాఖలోనే సినిమాను పూర్తి చేస్తున్నామని ప్రేక్షకులు ఆదరించి పెద్ద హిట్ చేయాలని చిత్ర యూనిట్ కోరింది.

## విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం త్వరలో అఖిలపక్ష సమావేశం

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త



విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ త్వరలో ఆరు జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఇతర నాయకులతో కలిసి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాక తేదీ ప్రకటిస్తామని ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఏడు జిల్లాల(శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ) లాయర్లతో ఒక సదస్సును ఏర్పాటు చేసి వారి ఇందుకు మద్దతు కూడగట్టామని పేర్కొన్నారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై అఖిలపక్ష సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రజా ప్రతినిధులు, ఇతర నేతల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఈ ఆరు జిల్లాల ప్రజాభిష్టాన్ని వివరించనున్నట్లు తెలియజేశారు.. హైకోర్టు బెంచ్ కోసం తాము చేస్తున్న కార్యక్రమాలకు అన్ని వర్గాలు తమ మద్దతు,సహకారం ఇవ్వాలని బెవర సత్యనారాయణ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఎట్టకేలకు పద్మనాభం జిల్లా పరిషత్ రహదారి బంగ్లాకు మరమ్మత్తులు

పద్మనాభం, మార్చి 5,ప్రభాతవార్త

పద్మనాభం జంక్షను సమీపంలో విజయ నగరం రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ రహదారి బంగ్లాకు అధికారులు ఎట్టకేలకు మరమ్మత్తులు చేపడుతున్నారు. ఇది చాలా రోజుల నుండి అధ్వాన్నంగా ఉండిపోవడంతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి దీని మరమ్మత్తులకు జిల్లా పరి షత్ నుండి విడుదల చేయించిన సుమారు ఐదు లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేసినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ చెప్పారు. ఈ బంగ్లాను అన్ని విధాల ఆధునీకరిస్తారని అన్నారు. అలాగే శిధిలమైన ప్రహారీ గోడ ప్రధాన గేటును కూడా పునరుద్దిస్తారని అన్నారు.నెలరోజులలో ఈ బంగ్లాను అందంగా తీర్చిదిద్దితారని ఆయన అన్నారు.

## బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త



చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు మీరు రక్షణగా ఉండాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ను జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సింగంపల్లి శ్రీరామ్మూర్తి కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా అత్యున్నతమైన సేవ చేసిన ప్రస్తుత శాసనసభ్యులు సీనియర్ బీసీ నేత అయినటువంటి పితాని సత్యనారాయణని తమ కార్యాల యంలో కలిసిన అనంతరం శాలువాతో, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ పోతల ప్రసాద్ నాయుడు, ఆదారి కుమారస్వామి సూచనలు మేరకు రాష్ట్రంలో ఉన్న ముఖ్య బీసీ నేతలను కలుస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో బీసీ కుల గణన జరగాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని స్థానిక ఎన్నికల్లో బీసీల యొక్క రిజర్వేషన్ ప్రక్రియను పెంచాలని, రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పదవుల్లో 50% బీసీలకు కేటాయించాలని బీసీలు తరుపున మీ వాదన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బలంగా వినిపించాలని కోరారు. దీనిపై స్పందించిన పితాని బీసీలు మా పార్టీకి వెన్నుముక లాంటి వాళ్ళని, బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగే వరకు నా పోరాటం ఎల్లప్పు డూ ఉంటుందని బీసీలు తరుపున అసెంబ్లీలో తమ వాదన బలంగా వినిపిస్తామని హామీ ఇచ్చారు.

## నేడు మద్యం షాపులకు లాటరీ



అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

జిల్లాలో గీత కులాల వారికి కేటాయించిన 15 మద్యం షాపులకు గురువారం సాయంత్రం 4 గంటలకు గుండాల జంక్షన్ వద్ద గల జీవీఎంసీ కి చెందిన హాలులో లాటరీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి. సుధీర్ తెలిపారు. 15 మద్యం షాపులకు గానూ మొత్తం 205 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ సమక్షంలో ఈ లాటరీ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I MANTHRI DURGA PRASAD S/o Mantri jagan mohan rao residing at Flat 402, white house appartments, visalakshinagar 530043 have changed my name from MANTRI DURGA PRASAD (old name) to MANTHRI DURGA PRASAD (new name), hence after all my documents and coorespondence will continue my new name MANTHRI DURGA PRASAD.
(Ro.No.45479)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు, జి.మాడుగుల, అడ్డతీగల, మారేడుమిల్లి, వై.రామవరం, గంగవరం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 8-03-2025 శనివారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆడిటోరియంలో జరుగును.

ఫోన్ నెం. 78158 62120

## నిరాహార దీక్షలు విరమించక పోవడంతో పశువైద్య విద్యార్థుల హాస్టల్ మూసివేత,

### మెస్ నిలిపివేత -ఆందోళనలో వెటర్నరీ జూనియర్ డాక్టర్లు



గరివిడి, మార్చి 5, ప్రభాతవార్త

స్టయిఫండ్ పెంచాలని కోరుతూ గత 34 రోజులుగా తరగతులు బహిష్కరించి రిలే నిరాహారదీక్ష లు చేపట్టిన పశు వైద్య విద్యార్థులకు బుధవారం నుండి హాస్టల్ మూసి వేశారు. మెస్ నిలిపివేశారు. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారు. రాష్ట్రంలో గల తిరుపతి, గన్నవరం, గరివిడి, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు గత నెల 1 నుండి ఎంబిబిఎస్ విద్యార్థులు మాదిరిగా తమకు 25 వేలు స్టైఫండ్ పెంచాలని కోరుతూ తరగతులు బహిష్కరించి నిరాహారదీక్ష లకు ఉపక్రమించారు. భిన్న రీతుల్లో తమ ఆందోళన చేపట్టారు. స్థానిక నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులకి వినతిపత్రం అందించి తమ గోడు వెళ్లగక్కారు. మంత్రులు, శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారు. అయితే తమ సమస్యకు పరిష్కారం లభించ లేదు. విద్యార్థులతో శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పలు దపాలుగా చర్చలు జరిపారు. దీక్ష శిబిరాన్ని సందర్శించి విద్యార్థుల ను ఒప్పించారు అయితే 12 ఏళ్ళు క్రితం పెంచిన స్టైఫండ్‌నే ఇప్పటికీ కొనసాగించడం పట్ల పశువైద్య విద్యార్థులు సమ్మతించలేదు. ఈ దశలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్య ను ఉన్నతాధికారులు తీసుకు వెళ్లారు. హౌస్ సర్జన్ కి వెళ్లే (డిగ్రీ) పశువైద్య విద్యార్థులు పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి 7 వేలు స్టైఫండ్ ని 9 వేలుకు పెంచాలని, అలాగే పి జి పశువైద్య విద్యార్థులకు ప్రస్తుతం ఇస్తున్న 9 వేలు స్టైఫండ్ ని 12 వేలు కి పెంచేందుకు అంగీకరించారు. అయితే విద్యార్థులు మాత్రం తమకు ఎం బి బి ఎస్ విద్యార్థులు కు ఇచ్చే మాదిరిగా25 వేలు స్టైఫండ్ చెల్లించే టంత వరకు తమ పోరు ఆగదని దీక్షలు కొనసాగిస్తూ ఉన్నారు. తరగతులు బహిష్కరించి 30 రోజులు దాటినా నేపథ్యంలో హాస్టల్ మూసి వేసి,మెస్ ని నిలిపివేస్తున్నట్లు పశువైద్య విశ్వవిద్యాలయం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా పది రోజులు శలవులు ప్రకటించి ఆతరు వాత యధావిధిగా కళాశాలలు పునః ప్రారంభించనున్నారు. ఇదిలా ఉండగా పశువైద్య విద్యార్థులు తమకు అర్ధాంతరంగా భోజనం నిలిపివేయడం,ఆపై హాస్టల్ మూసివేయడం పట్ల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాశాల మెయిన్ గేట్ వద్ద నిరసన తెలిపి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ,ఇతర వ్యక్తుల రాకపోకలను అడ్డుకున్నారు. తమ డిమాండ్లను వారు నినందించారు. అధికారులు తీరుని గర్హించారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో వారు అగ్రహించారు. కొద్దిసేపు తమ నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు రావడం వారితో వాగ్వాదానికి దిగిన విద్యార్థులు ,పోలీసులు నచ్చ జెప్పడంతో శాంతించారు. తదనంతరం దీక్షా శిబిరం వద్ద వంటా వార్పు చేసి నిరశన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు స్టైఫండ్ విషయంలో ఒక మెట్టు దిగి రాజీకి రావాల్సిన సమయంలో ఆందోళనలతో విద్యార్థులు తమ భవిష్యత్తుని నాశనం చేసుకోకూడదని విశ్వవిద్యాలయ అధికారులు సూచిస్తున్నారు.

## డ్రోన్స్ పర్యవేక్షణతో ప్రశాంతంగా ముగిసిన కనక మహాలక్ష్మి జాతర

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



చీపురుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

శాంతి భద్రతల నడుమ చీపురుపల్లిలో జరిగిన శ్రీశ్రీశ్రీ కనకమలక్ష్మి అమ్మవారి జాతర ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ రకుల్ జిందాల్ బుధవారం విలేకరులకు తెలిపారు.జాతరలో ఈవ్ టీజింగు, అసాంఘిక కార్యకలాపాలను, చైన్ స్నాచింగ్స్ లను పోలీసులు నియంత్రించారన్నారు. జాతర ప్రశాంతంగా ముగిసేందుకు సహకారాన్ని అందించిన లైను డిపార్టుమెంట్స్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులను అభినందించిన జిల్లా ఎస్పీ అభినందించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి పట్టణంలోగల మార్చి 2,3,4 తేదీల్లో జరిగిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరలో డ్రోన్స్ పర్యవేక్షణ, జిల్లా పోలీసుశాఖ చేపట్టిన ముందస్తు చర్యలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ప్రశాంతంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జాతరలో భక్తులు సులభతరంగా అమ్మవారిని దర్శించుకొనే విధంగా క్యూలైన్లను ఏర్పాటు చేయడం, త్వరితగతిన భక్తులను వరుస క్రమంలో పంపేటట్లు బందోబస్తు నిర్వహించామన్నారు. భక్తుల రద్దీని, వాహనాల రాకపోకలను డ్రోన్స్ నిరంతరం పర్యవేక్షించి, సందర్భానుసారంగా రద్దీని నియంత్రించామన్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సుమారు 700మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేపట్టడం సత్ఫలితాలిచ్చాయన్నారు. వాహనాల పార్కింగుకు ప్రత్యేకంగా స్థలాలు కేటాయించడంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించ గలిగామన్నారు. పండగ రోజుల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషను, ఆలయ పరిసరాల వద్ద ఎటువంటి జేబు దొంగతనాలు, చైన్ స్నాచింగ్స్ జరగకుండా మఫ్టీలో పోలీసులు నియమించడం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను, డ్రోన్స్‌తో నిరంతరం పర్యవేక్షించడం మంచి ఫలితాలిచ్చాయన్నారు. సుమారు 4లక్షల భక్తులు అమ్మవారి జాతరకు వస్తారన్న అంచనాతో, బందోబస్తు ఏర్పాట్లును జిల్లా ఎస్పీ ఆలయాన్ని ముందుగా సందర్శించడం, బందోబస్తు ఏర్పాటు చేయడంతో జాతర ప్రశాంతంగా ముగిసిందన్నారు. చీపురుపల్లి పట్టణంలోని ముఖ్య కూడళ్ల వద్దకు డ్రోన్స్ ను పంపి, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, క్రౌడును రెగ్యులేట్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అమ్మవారి జాతర సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లును చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిని, జాతర ప్రశాంతంగా ముగిసేందుకు సహకారాన్ని అందించిన స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలకు, ఇతర లైను డిపార్టుమెంట్స్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో, సమన్వయంతో పని చేసి, ఫలితాలు సాధించాలని ఆయన కోరారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## ఆహా.. ఏమి ఇది..!. కనరా మై మరచి...!!.



విజయనగరం, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్రా రాజకీయ ముఖచిత్రంపై సరికొత్త సన్నివేశం , సంఘటన ఆవిష్కృతమైంది.. ఎవరు ఎవర్ని ఓడించారో... ఎవరు ఎవర్ని గెలిపించారో గానీ..... గెలిచిన శ్రీనివాసుడు మాత్రం చంద్రుడి అక్కున చేరాడు... "మౌనంగానే ఎదగమనీ "అనే చందంగా ఆయన బాబు మదిన ఒదిగిపోయాడు.. చాలా మంది మనసు దోచిన ఈ చిత్రం "ఇంతన్నాడు -అంతన్నాడోయ్ "టైపులో కూడిన కూటమి ఓడిందన్న కొందర్ని, కూటమి ఓటమి ఉత్తరాంధ్రా నుంచే మొదలైందని ఉత్తర కుమారుడి పలుకులు వల్లె వేసిన మరి కొందర్ని విస్మయపర్చింది... అంతే కాదు... గెలిచిన శ్రీనివాసుడు తన గెలుపునకు బాబు సూచన మేరకు కూటమి పార్టీలన్నీ సహకరించాయని చిలక పలుకులు వల్లించారు... చంద్రుడి ఆశీర్వాదంతో కొండంత ధైర్యం వచ్చిందని ప్రవచించారు...శ్రీనివాసుడి మాటలతో పాటు బాబు వద్ద ఆయన ఒదిగిపోయిన తీరు ఉత్తరాంధ్రా నేతలతో పాటు ప్రజలను కూడా సంభ్రమాశ్చర్యాల్లో ముంచేసింది... అసలు సిసలైన రాజకీయం అంటే ఇదేనేమోనని కొందరు మురిసిపోతుంటే.. మరి కొందరు మైండ్ బ్లాక్ అయ్యి మైమరచిపోతున్నారు...!!!.

## అమ్మవారి హుండీ ఆదాయం రూ.24 లక్షల 66,000



చీపురుపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

చీపురుపల్లిలో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి 27వ వార్షిక జాతర మహొత్సవాలు సందర్భంగా అమ్మవారి హుండీ ఆదాయం 24 లక్షల 66 వేల 278 రూపాయలు లభించినట్లు దేవాదాయ శాఖ ఈవో బి శ్రీనివాస రావు బుధవారం నాడు విలేకరులకు తెలిపారు. అమ్మవారి దర్శనం టికెట్ల రూపంలో 10 లక్షల 19,156 రూపాయలు లభించిందన్నారు. ఫిబ్రవరి నెల 24 నుండి మార్చి నెల 5 వరకు హుండీ ద్వారా అమ్మవారి ఆలయానికి 14 లక్షల నలభై ఏడు వేల 302 రూపాయలు ఆదాయం లభించినట్లు ఈవో వివరించారు. తనిఖీదారు జి.శ్యాం ప్రసాద్ సమక్షంలో అమ్మవారి ఉండిన తర్వాత ఈ మేరకు ఆదాయం లభించింది అన్నారు. అదేవిధంగా ఒక గ్రాము బంగారం, 80 గ్రాముల వెండి, ఉండి ఆదాయం ద్వారా లభించిందన్నారు. ఆలయ కమిటీ కార్యవర్గం గ్రామ పెద్దలు పోలీసుల సమక్షంలో ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఉండిలను తెరిచి లెక్కించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## ప్రణాళికతో చదివి ఉత్తీర్ణత సాధించాలి : ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ



పార్వతీపురం, మార్చి 5, ప్రభాతవార్త

పదవ తరగతి చదివే విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి అందరూ ఉత్తీర్ణత సాధించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. కొమరాడ మండలంలోని ఏపీ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం పీఓ ఆకస్మిక తనిఖీ చేసారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలంటే పదో తరగతి పునాది అని, కావున శ్రద్ధతో విద్యను అభ్యశించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం ఇష్టంతో చదివి ఉత్తీర్ణత పొందాలని అభిలాషించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కోసం వండిన వంటలను ఆయన స్వయంగా పరిశీలించిన ఆయన ప్రతి రోజూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అలాగే పాఠశాలలో మౌలిక వసతులు లోటు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో వసతి గృహం వార్డెన్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 12కేజీల గంజాయి పట్టివేత



శృంగవరపుకోట, మార్చి 5, ప్రభాతవార్త

ఎస్.కోట రైల్వే స్టేషన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 12కేజీల గంజాయితో ఒక వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేశామని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు. ఒరిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లా బలడా గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు.ఇతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని సీఐ తెలిపారు.

## విద్యార్థుల సామర్థ్యం పరిశీలన...



చీపురుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు బుధవారం చీపురుపల్లి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్లో విద్యార్థుల సామర్థ్యం పట్ల ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధ మవుతున్న విద్యార్థులు సత శాతం ఫలితాలను సాధించే విధంగా కృషి జపాలని సూచించారు. అదే విధముగా చీపురుపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను సందర్శించారు. పరీక్షల నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## సెనగ నువ్వులు పిండి పంట పొలాలకు ఎంతో దోహదపడుతుంది..



పాచిపెంట, మార్చి 5, ప్రభాతవార్త

వేరుశనగ నువ్వులు పప్పులు నుండి నూనె తీసివేసిన తర్వాత మిగిలిపోయిన పిండిలో ఎన్నో పోషక పదార్థాలు కలిగి ఉన్నాయని దీనిని ఎరువుగా వాడుకుంటే రైతులకు రసాయన ఎరువులపై ఖర్చు తగ్గుతుందని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. మండలంలో కేసలిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వేరుశనగ చెక్కను ఎరువుగా ఉపయోగించే ప్రయోగాన్ని రైతు మీసాల మోహనరావు చోడి పంట క్షేత్రంలో నిర్వహించారు ఒక కేజీ వేరుశనగ పిండి చేసి 5 లీటర్ల నీటిలో ఒక రాత్రి నానబెట్టి మరుసటి రోజు ఆ మిశ్రమానికి మరియొక ఐదు లీటర్ల నీటిని కలిపి ఒకరోజు ఉంచిన తర్వాత వడగట్టి ఒక 15 లీటర్ల ట్యాంకుకు రెండున్నర లీటర్ల వడగట్టిన వేరుశనగ పిండిలో ద్రావణాన్ని కలిపి పిచికారి చేసుకుంటే అన్ని రకాల సూక్ష్మ, స్థూల పోషకాలు పంటకు లభిస్తాయని తెలిపారు. అలాగే ఒక కేజీ వేరుశనగ పిండిలో 10 కేజీల బాగా చివికెన పశువుల ఎరువుతో కలిపి 48 గంటల తర్వాత పది సెంట్లు కు చల్లుకున్నట్లయితే ప్రయోజనకరంగా ఉంటుంది అని అన్నారు. మండలంలోనే ఈ ప్రయోగం ప్రప్రదంగా ప్రారంభించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్ కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## లారీ ప్రమాదంలో వృద్ధురాలు మృతి



చీపురుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం బైరెడ్డిపేట గ్రామంలో లారీ ప్రమాదంలో గాయపడిన బైరెడ్డి సూరమ్మ (64) అనే వృద్ధురాలు బుధవారం నాడు మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు గ్రామంలో జొన్నలు లోడింగ్ చేయుటకు వెళ్లిన లారీ రివర్స్ గేరులో లారీను వెనక్కు తిప్పుచుండగా ప్రమాదవశాత్తు ఇంటి గోడను ఢీ కొట్టింది. గోడకు అవతల వైపు నివాసముంటున్న బైరెడ్డి సూరమ్మ పైన గోడ పడిపోవడంతో వృద్ధురాలు తీవ్ర గాయాలు పాలయింది. ప్రథమ చికిత్సల కొరకు చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అత్యవసర చికిత్స నిమిత్తం విజయనగరం పంపించారు. అక్కడ చికిత్స పొందుతుండగా వృద్ధురాలు మృతి చెందినట్లు హెచ్ సి రమణ తెలిపారు. ప్రమాదములకు కారణమైన వారితోపాటు డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసామని ఆయన వివరించారు.

## ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

### రిటైర్డ్ విద్యాశాఖ అధికారి ఆనందసాగర్



చీపురుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

సమాజానికి అన్ని విధాలుగా ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని రిటైర్డ్ విద్యాశాఖ అధికారి కే ఆనంద్ సాగర్ అన్నారు. 1965-1969 మధ్య చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ఎల్సి పూర్తిచేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే చంద్రశేఖర్ కుమార్ సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న వారంతా వివిధ హోదాలలో వృత్తులను నిర్వహించి పదవీ విరమణ పొందడం గమనార్హం.. ఈ సందర్భంగా ఆందసాగర్ మాట్లాడుతూ అరవై ఏళ్ళ కిందట స్కూల్ విడిచిన పూర్వ విద్యార్థులు సమావేశమై సన్మానించడం విశేషమని అందులో పలువురు ఉపాధ్యాయులు వారి ఉపాధ్యాన్ని గౌరవించిన తీరు సమాజానికి మార్గదరకం అవుతు న్నారు అన్నారు. విద్యావ్యవస్థలో జరుగుతున్న మార్పులకు అనుకూలంగా నేటి విద్యారంగాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ప్రతి విద్యార్థిని ఉత్తమ పౌరుడుగా తీర్చిదిద్దే బాధ్యత నేటి తరం ఉపాధ్యాయుల పైన ఉందని ఆయన వివరించారు. ఈ పురాతన ఉన్నత పాఠశాల ఎందరికో అత్యున్నత స్థానాలు పొందడానికి దోహదపడిందని అందుకు వారు ఈ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని హెచ్. ఎమ్ చంద్రశేఖర్ కోరారు.ఈ సభలో ఎ. యు. ప్రొఫెసర్ ఎమ్ సూరప్పుడు, రిటైర్డ్ గ్రామీణ బ్యాంకు అధికారి యు. రాంబాబు, పి. మోహనరావు, డీలర్ల సంఘ నాయకుడు సూరు చిట్టి కృష్ణ, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పిలి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు. సమ్మేళనం కన్వీనర్ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎమ్. వి.ఎస్.ఎన్. రాజు మాట్లాడారు. అంతకముందు పాఠశాలలో గల సరస్వతీ విగ్రహానికి అందరూ పూలామాలలు వేశారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : వబ్బిన



శృంగవరపుకోట, మార్చి 5, ప్రభాతవార్త

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంభందించి వబ్బిన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించిన సమయంలో చాలా విమర్శలు వచ్చాయని అయితే విమర్శలను ఎదుర్కొంటూ మనోధైర్యంతో రాజకీయాల్లో మార్పు తీసుకొచ్చేందుకు నేనున్నాను అంటూ పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించారని ఆయన తెలిపారు.ఈనెల 14వ తేదీన పిఠాపురంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరగనున్న పార్టీ 12వ దినోత్సవ సభకు నియోజకవర్గం నుంచి జనసైనికులు, వీర మహిళలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాండ్రంగి చంటి, పట్టణ అధ్యక్షుడు మోపాడ చిన్ని,సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, దొగ్గ రమణ, రాంప్రసాద్, రవి, నాని పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని వినూత్న ఆవిష్కరణలు చేయాలి

### ఆటోస్ 2 కె25 జాతీయ సదస్సులో వక్తలు విద్యార్థి లోకానికి ఉద్బోధ



గరివిడి, మార్చి 5, ప్రభాతవార్త

అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని వినూత్న ఆవిష్కరణ లకు విద్యార్థులు ముందుకు రావాలని విద్యార్థి లోకానికి వక్తలు ఉద్బోధించారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం అవంతి విద్యా సంస్థలచైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత ఆటోస్ 2 కె 25 పేరిట జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు అట్టహాసంగా జరిగింది. వేడుకల్లో పాల్గొన్న వక్తలు జెఎన్‌టియు(గురజాడ) విజయనగరం డిఏపి డాక్టర్ కె. చంద్ర భూషణరావు,విశాఖపట్నం షిప్ యార్డ్ ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ ఎం.పి చక్రవర్తి, విశాఖపట్నం ఏషియన్ ఇన్ఫోటెక్ హెచ్ ఆర్ డైరెక్టర్ జె. కుమార్,ఏ యు.ప్రొఫెసర్ డాక్టర్ నాగ సుమన్ లు మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు తో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దక్కించుకునేందుకు గాను ప్రణాళికా బద్ధంగా చదవాలన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ ,మిషన్ లెర్నింగ్, పైథాన్ కంటే మనిషి మేధస్సు గొప్పదని వక్తలు స్పష్టం చేశారు.విద్యార్థులు నాలుగేళ్ళ తమ విద్యా కాలం లో సాంకేతిక పరిజ్ఞానం పైనే దృష్టి కేంద్రీకరించాలని పేర్కొన్నారు. శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకొని ఆరోగ్య పరిరక్షణ తోనే సాంకేతిక విద్యలో అగ్రగామిగా నిలవాలని సూచించారు. సుందర్ పిచ్చాయ్, సత్య నాదెళ్ల ను ఆదర్శంగా తీసుకుని విద్యలో మేటిగా నిలవాలని వక్తలు స్పష్టం చేశారు.విద్యార్థుల్లో దాగివున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వెలికి తీసేందుకు సదస్సులు దోహదకారిగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. సానుకూల దృక్పథం,నిర్విరామ శ్రమ, క్రమశిక్షణతో విద్యార్థులు విద్యార్జన చేయాలని అవంతి విద్యాసంస్థలు అధిపతి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు పవర్ ప్రజంటేషన్,ప్రాజెక్ట్ ఎక్స్పో, హేకదాన్ వంటి సాంకేతిక విధానాలతో ప్రదర్శనలు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అతిధులు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయ ప్రసాద్, అవంతి విద్యా సంస్థ ల ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్,వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనా అధికారి జి.అనిల్ కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. అతిధులకు అవంతి విద్యా సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు.

## ఏనుగులు సమస్యపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే



కురుపాం, మార్చి 5, ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా ఏనుగులు వలన ప్రాణం నష్టం తో పాటు పంట నష్టాలు కూడా జరుగుతున్నా ఐని ప్రభుత్వ విప్పు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అసెంబ్లీ సమావేశంలో మాట్లాడారు. గురువారం ఆమె అసెంబ్లీలో మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గంలో ఏనుగులతోనూ అలాగే కుక్కలతోనూ ప్రజలు భయాందోళన చెందుతున్నారని వీధిలోకి రావటానికి భయపడుతున్నారని ఆమె అన్నారు. ఏనుగులు సమస్య అయితే నియోజకవర్గంలో చాలా తీవ్రంగా ఉందని దీని వలన ఎన్నో ఎకరాల పంట పూర్తిగా నేలమట్టం అవటంతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారని వీరికి నష్టపరిహారం చెల్లించవలసిన అవసరము ఉందని స్పీకర్ ద్వారా అటవీ శాఖ మంత్రికి తెలియజేశారు.

## మండే ఎండలో చల్లచల్లగా మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



సాలూరు, మార్చి 5, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో కొందరు యువకులు మీకై మేము వెల్ఫేర్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి మంచి మంచి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం పట్టణ బోసుబొమ్మ జంక్షన్ వద్ద మజ్జిగ పంపిణీ చలివేంద్రం ఏ ర్పాటు చేసారు. దీన్ని టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మా ది. చిట్టి చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే టౌన్ సీఐ అప్పలనాయుడు రూరల్ సీఐ రామకృష్ణ ఈ కార్య క్రమంలో పాల్గొని మాట్లాడుతు మండే ఎండలో చల్ల చ ల్లగా మజ్జిగ, మంచినీరు పంపిణీ చలివేంద్రం ఏర్పాటు చేయడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉం టుందన్నారు. అంతేకాకుండా మీకై మేము సంస్థ సభ్యు లను అభినందించారు. స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ది లీప్, ఈశ్వరరావు, రవి, వసంత కుమార్, లక్ష్మీనారాయ ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మద్యం షాపులకు లాటరీ



శృంగవరపుకోట, మార్చి 5, ప్రభాతవార్త

కల్లుగీత సొండీ కులస్తులకు కేటాయించిన మద్యం షాపులకు ఈనెల 6వ తేదీన లాటరీ నిర్వహించనున్నట్లు ఎస్.కోట ఎక్సైజ్ సీఐ సీహెచ్ రాజేష్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో ఉదయం తొమ్మిది గంటలకు లాటరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరఖాస్తుదారులందరూ సమయానికి హాజరు కావాలని సీఐ రాజేష్ తెలిపారు.

## విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసిన డిఈఓ



గరివిడి, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని కాపు శంబాం ఉన్నత పాఠశాల ను జిల్లా విద్యా శాఖాధికారి యు.మాణిక్యం నాయుడు బుధవారం సందర్శించారు. మధ్యాహ్నం భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనాన్ని ఆరగించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సంబంధించి పలు ప్రశ్నలు వేశారు. పరీక్షలకు ఏ విధంగా సంసిద్ధమయ్యారో ఆయన పరిశీలిం చారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన డీఈవో విద్యార్థుల ప్రమాణాలు మెరుగుదల, ప్రమా ణాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన పలు సూచనలు చేశారు. అంగన్వాడీ చిన్నారులు అలాపించే గీతాల కు డిఈఓ ముగ్ధులయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము, ఉపాధ్యాయులు కె.గోపాలకృష్ణ, చల్లా సింహాచలం, నిర్మలా కుమారి, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్లో గోబుల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



రామభద్రపురం, మార్చి 5, ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరించుకుని మండల కేంద్రంలో గోబుల్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల సోమవారం సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు చదువు తున్న విద్యార్థులు అందరూ కలిసి సుమారు 200 ప్రాజెక్టు తయారు చేసి ప్రద ర్శించారు తల్లిదండ్రులు విద్యార్థులు సందర్శనార్థం ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల చైర్మన్ పోల వెంకటరమణ మాట్లాడుతూ సైన్స్ అనేది రోజువారి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు సద్ సివి రామన్ చేసిన అసాధ్యమైన సేవలను గుర్తింపు గా జాతీయ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు పాఠశాల కరెస్పాండెంట్ పోల చంద్ర మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంధ్య ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి



కురుపాం, మార్చి 5, ప్రభాతవార్త

మార్చ్ 14వ తారీఖున జరగబోవు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కురు పాం నియోజకవర్గం పార్టీ సమన్వ యకర్త కద్రక మల్లేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో నియో జక వర్గ సమావేశం నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ గంగులయ్య ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ నెల14న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కురుపాం, పాలకొండ నియోజకవర్గం నుంచి అదే విధంగా అరకు పార్లమెంట్ పరిధి నుంచి అత్యధిక ఎక్కువమంది క్రియాశీలక సభ్యులు జనసేన కార్యకర్తలు పాల్గొవాలని అన్నారు. తీసుకొని 11 సం.ల సుదీర్ఘ పోరా టం తర్వాత అధికారంలోకి వచ్చి చేసుకుంటున్న ఆవిర్భావ సభనీ విజయవంతం చేయాలని కోరారు. పాలకొండ నియోజకవర్గం సమన్వయకర్త నిమ్మక నిబ్రహం, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, కురుపాం మండల పార్టీ అధ్యక్షుడు వంశీ, పాలకొండ నియోజకవర్గాల సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు



మక్కువ, మార్చి5, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా మార్చి 1 నుండి 8 వరకు కూడా వారోత్సవాలు జరిపించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వారి నుండి ఆదేశాలు జారీ చేశారని పాచిపెంట సిడిపిఓ బి.అనంతలక్ష్మి తెలిపారు. అందులో భాగంగా కాసిపట్నం కస్తూ రిబా పాఠశాల నందు పదవ తరగతి, ఇంట ర్మీడియట్ ఆడపిల్లలకి భవిష్యత్తులో రాబోయే అవకాశాలు, వాటికి చేయాల్సిన కృషి, సాధించాల్సిన ఉద్యోగాలు దానికి వారు చేయవలసిన కృషి కోసం ఆమె ఆడపిల్లల కి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఆడపిల్లలకి చదువు అనేది ఒక ఆయుధం అని, దాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకుని ఉద్యోగాల్లో రాణించాలని తెలియ జేసారు. సూపర్ వైజర్ పి.రాజశ్రీ మహిళా పోలీస్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

